శ్రీ

# సాహిత్యోపన్యాసములు

౨

[1962 వ సం॥రము జూలై 16 వ తేదీని హైదరాబాదులో నన్నెచోడ పదప్రయోగ కోశావిష్కరణ సభలో నొసంగఁబడిన యుపన్యాసము]

౧

V. R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA D.P.R.I. Acc. No.

894.8274
VEN

ప్రచురణ:
...దేశ సాహిత్య అకాడమి
:: హైదరాబాదు

COMPLIMENTARY COPY
for favour of Review
To the Editor
Andhra Jyothi,
Vijayawada.

శ్రీ

# సాహిత్యోపన్యాసములు

[1962 వ సం॥రము జూలై 16 వ తేదీని హైదరాబాదులో నన్నెచోడ పదప్రయోగ కోశావిష్కరణ సభలో నొసంగఁబడిన యుపన్యాసము]

డా. దివాకర్ల వేంకటావధాని

V. R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D. P. R. I.
Acc. No. 11505

ప్రచురణ:
ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమి
తిలక్ రోడ్డు :: హైదరాబాదు

సర్వస్వామ్య సంకలితము - 1964
ప్రతులు 1000

894.8274
VEN

Dr. B. R. AMBEDKAR
OPEN UNIVERSITY
LIBRARY
HYDERABAD-500 033

శివాజీ ప్రెస్,
సికిందరాబాదు.

# ప్రకాశకుల విజ్ఞప్తి

1962 వ సంవత్సరము జూలై 16 వ తేదీని నన్నెచోడ పదప్రయోగకోశ మాంధ్ర సారస్వత పరిషద్భవనమున ఆంధ్ర ప్రదేశ సాహిత్య అకాడమి అధ్యక్షులైన శ్రీ డా. బెజవాడ గోపాలరెడ్డిగారిచే ఆవిష్కరింపబడినది. ఆ సందర్భమున నన్నెచోడుని కుమారసంభవమందలి భాషాప్రయోగ విశేషములనుగూర్చి శ్రీ డా. దివాకర్ల వేంకటావధాని గారి నుపన్యసింపుమని కోరి యుంటిమి. వారు మా కోరిక నంగీకరించి యా విషయమును గూర్చి విపులమైన యుపన్యాసము నొసంగియుండిరి. అకాడమి పక్షమున ఏర్పఱుపబడు సాహిత్య సభలలో జరుగు నుపన్యాసములను పుస్తకరూపమున ముద్రింపవలెనను సంప్రదాయము ననుసరించి ఆ యుపన్యాసము సాహిత్యోపన్యాస పరంపరలో ఐదవదిగా ముద్రింపబడినది. మేము కోరిన వెంటనే నన్నెచోడుని కుమారసంభవ మందలి భాషాప్రయోగ విశేషములను గూర్చి పరిశీలనము గావించి యీ యుపన్యాసము నొసంగిన శ్రీ డా. అవధానిగారికి మా కృతజ్ఞతలు.

హైదరాబాదు
29-8-64

(సం.) దేవులపల్లి రామానుజరావు
కార్యదర్శి,
సా. అకాడమి.

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N11505

A0VA102B107

# నన్నెచోడుని కుమార సంభవము

## భాషాప్రయోగ విశేషములు

ఆంధ్ర వాఙ్మయ మందలి శివకవులలో నన్నెచోడుఁడు మొదటి వాఁడు. ఇతఁడు నన్నయకుఁ బూర్వుఁ డనియు, నన్నయకు సమకాలికుఁ డనియు, నన్నయ తిక్కనల నడిమి కాలము వాఁడనియు, తిక్కనకుఁ దరువాతి వాఁడనియు నాల్గు వాదము లున్నవి. పలువురు విమర్శకు లతఁడు నన్నయ తిక్కనలకు నడిమి కాలము వాఁడను వాదమునే యంగీకరించుచున్నారు. అతఁడు రచించిన కావ్యము కుమారసంభవ మొక్కటే. కాళిదాసుని కుమార సంభవము నందలిశ్లోకముల కనువాదములు, ఛాయలు అని చెప్పఁదగిన పద్యము లిందుఁ గొన్ని యున్నను ఇది స్వతంత్ర కావ్యమే యని చెప్పుటకు సందేహింప నవసరములేదు. భాషాప్రయోగ విషయమున తరువాత వర్తిల్లిన పాల్కురికి సోమనాథునివలెనే యితఁడును గొంత స్వాతంత్ర్యము ప్రదర్శించినాఁడు. అందుచే నన్నయ భారతము నందలి భాషకును, ఇతని కుమార సంభవము నందలి భాషకును జాల తారతమ్యము గోచరించును. ఇతఁడు నన్నయకుఁ బూర్వుఁడని భావించువా రందు కితని ప్రయోగముల ప్రాచీనతయు నొక కారణముగాఁ జెప్పుచున్నారు. అట్లుగాక యితఁడు నన్నయకుఁ దరువాతివాఁడే యైనను ఆంధ్ర వాఙ్మయమున వెలసిన ద్వితీయ మహాకవి యగుటచే నితని కావ్య మందలి భాషాప్రయోగ విశేషములఁ బరిశీలించుట ఆంధ్రభాషా చరిత్రమున కెంతయో తోడ్పడఁ జాలును.

### ధ్వనులు

నన్నయకుఁ బూర్వమున్న శాసనములలో ఌ, ౡ అను ధ్వను లున్నను నన్నయ వానిని పరిహరించుటచే నవి భారతమునఁ గనఁబడవు.

క్రమముగా ఱ కారము డ, ళ, అ ల రూపమును, ౘ, ౙ రూపమును బొందినవి. నన్నెచోడుని కుమార సంభవము నందును ఇవి కానరావు. ఇట్లే సంయుక్తాక్షరములం దెక్కడను శకటరేఫ ముండదు.

నన్నయ భారతమున క్షకారమునకు కకారాదులతోనే కాని చకారాదులతో నెచ్చటను యతి వేయఁబడలేదు. క్షకారమునకు జ స శ ల తో యతి వేయఁబడి నట్లు ముద్రిత ప్రతులలోఁ గనవచ్చు మూఁడు ప్రయోగములకును పాఠాంతరము లున్నవి. సంస్కృతమునందలి క్షకారము ప్రాకృతమున ఖ, ఛకారములుగా మార్పు చెందుచుండును. ఖకారోచ్చారణమే తన కెక్కువ సమ్మతమగుటచేఁ గాఁబోలు నన్నయ దానికే ప్రాధాన్యము నొసఁగి యుండెను. కుమార సంభవమున క్షకారమునకు క చ వర్గములు రెండింటితో యతి వేయఁబడి యున్నది.

సతి జన్మంబున్ గణాధీశ్వరు జననము దక్షక్రతు ధ్వంసముం 1-68
జనకుం గల్లోల మాలా చలిత నిజతట క్ష్మాజరాజీ విలాసున్ 1-115
క్షితి సర్వేశ్వర పాదభక్తుల మహాకీర్తి ప్రభానూన 12-222
క్షతజాతపాతతో యోత్కరముఁ గరికులక్ష్మా ధరాకీర్ణము 11-197

దీనినిబట్టి క్షకారమునకు నన్నెచోడుని నాఁటికి ఛకారోచ్చారణము కూడ ప్రబలమయ్యెనని భావింపవచ్చును.

నలలను ణళలుగా నుచ్చరించు నాచారముకూడ నన్నెచోడుని నాఁటికి తగ్గినట్లు కన్పించుచున్నది.

అద్రుచు అను ధాతువునకు సంబంధించిన రూపములందు కుమార సంభవమున అకారము లఘువుగానే యున్నది.

బ్రహ్మాండ ఖండ మద్రువ 11-3; వియత్తలం బద్రువ 12-131
ఆర్తరవంబు మిన్నద్రువఁ జెలఁగ 5-70

నన్నెచోడుఁడు ఎడఁద యను పదమును కొన్నిచోట్ల ఎద్ద అను రూపముతో వాడి యున్నాఁడు. వానిలో సర్వత్ర ఎ లఘువుగానే యున్నది.

ఎడ్డ నీ శ్రీపాదముల్ భక్తితో 10-90
నిన్ను మానవు డెడ్డం గామించి సేవించి 10-97
ఆనందుం డమందుం డెడ్డన్ 12-226
పై నెత్తి రానెన్ని యెడ్డలు గలవు 9-42

ఎడ్డ అను రూపము వాడినచోట్ల ఎ గురువుగానే యున్నది.

కం. కాదెడ్డ నజుఁడు నోపని - వేదము తేర్పఁబడిచె ననిన 1-18

నన్నెచోడుఁడు మిశ్ర సమాసములు పెక్కు వాడుచుండును. అట్టి వానిలోఁ గొన్నిచోట్ల నతఁడు భిన్న పదాదిని గల సంయుక్తాక్షరమును బట్టి తత్పూర్వ పదాంత్యాక్షరమును గురువుగాఁ జేయుచుండును.

చం. మరుప్రసవాస్త్రపాతిన్ జలింపదే 5.133
మ. మనమారంగ నొక క్షణంబయిన 10-94

ఈ సమాసములలో రు-క అను వానిని గురువులుగాఁ జేయుటకు వీలు లేదు.

సంస్కృతము నందలి తృణ శబ్దమును నన్నెచోడుఁడు "త్రిణ" రూపమున వాడుచుండును. అది సమాసగతమై యున్నప్పుడు పూర్వ పదాంత్యాక్షరము గురువగు చున్నది.

శా. అంభోజ రాగ త్రిణానీకో ద్యద్ధరి దశ్మకస్థల 6-103, 10-161.

ఆశ్చర్య శబ్దమునకు వికృతి అచ్చెరువు. దీనిని నన్నెచోడుఁడు అకార మధ్యముగా వాడి యున్నాఁడు.

అ-చ్చరువడి పిచ్చలింప భుజ-శక్తియు షణ్ముఖునుగ్ర శక్తియున్ 10-121
అ-చ్చరువు పిశాచ కాంతలు పి-శాచములం దవిలించి రొప్పలన్ 11-202

నుగ్గు అను పదము కుమార సంభవమున నుగ్గుఁ (నుర్గు) అను రూపమునఁ గూడఁ గనవచ్చుచున్నది.

నుగ్గాఁడన్ భటకోరకంబు లలరన్ 11-34 ప్రాసస్థానము
నుర్గుగా నరద సమూహిపైచి 12-171
నుర్గునూచగాఁ దురగ రథంబులు 11-146

నన్నయ భారతమున "నుగ్గు" అను రూపమే వాడఁబడినది (ఆ-2-49; ఆ-6-284)

దీనినిబట్టి ఆ కాలమున ఈ శబ్దము విషయమున సమీకరణము కొన్ని ప్రాంతముల పూర్తిగా జరిగెననియు, కొన్ని ప్రాంతముల జరుగుచుండె ననియు నూహింప వచ్చును.

నన్నెచోడుఁ డవసరమైన చోట్ల 'వర్ణనాశము' చే మధ్యమాక్షరము నందలి అచ్చును లోపింపఁజేసి సంయుక్తాక్షరములతోఁ గూడిన రూపములను వాడుచుండును.

తర్గంగా రథపత్రముల్ విఱిఁగి 11-34 (తఱుఁగంగా)
మర్గింతుం బర సైన్య పద్మవనముల్ 11-34 (మఱిఁగింతున్)
వండఁ దర్గి నట్లడగొని యుండె 11-192 (తఱిగి)
తద్జ్ఞునం దెర్గనగు 1-32 (ఎఱుఁగ)
చూచి కాకెర్గ వచ్చునె 1-32
తాల్మికట్టవ్వి వెడలెనా 5-127 (అవిసి)
తొడసినవెంత మెర్గడరి యున్నొ 7-7 (మెఱుఁగు)
అణ్చుఁగోయిలలు-అణ్చెఁ గోయిలలు 8-152 (అణఁచు; అణఁచె)
పులకలు వొడ్మె నంగమున 10-79 (పొడమె)
పను లడ్గరాడ జంభారి 10-191 (అడుగ)
ప్రతిబల మంతయు మర్గి 11-36) (మఱిఁగి)
పైఁ గ్రమ్మికొని కుర్యు బాణవృష్టిఁ 11-195 (కురియు)
వీరొరుచేఁ దాఁక నీరని పో టుడ్గి 12-103 (ఉడిగి)

స్వరభక్తిచే శబ్దము నందలి సంయుక్తాక్షరమును రెండక్షరములుగా విడఁదీసి వాడుట కుమారసంభవమునఁ బెక్కుచోట్లఁ గాననగును. సంస్కృత శబ్దములందుఁ గూడ నిట్టి మార్పులు కావించి నన్నెచోడుఁడు వానిని సాంస్కృతిక సమాసములలో సైతము వాడుచుండును.

వధాద్యాపదల కరుహలు (2-80); బరిహి కేశరంబున (4-102)
నీముక్కు చనుపక మనుభీతి (5-165) ఆ వనితలు చనుపక పుష్పావలిచేఁ బట్టుకొనుచు (9-120)

చంపకమునకు చనుపక మను వికృతి రూపమున్నది. (శ. ర) అప్పుడు చనుపక పుష్పావలి యనునది వైరి సమాసమగును. జలజాత కైరవోత్పల కలహారాది గంధంబులు (9-72) తేల్పెవడిన్ హారుపాత్రుధారలన్ (12-213) అనునవి కూడ నట్టివే.

నన్నెచోడుఁడు యౌవన మను పదమును యవ్వన మను రూపమున వాడి యున్నాఁడు. ఇప్పుడు కూడ నా శబ్దము నట్లుచ్చరించుట కలదు.

ఉమా-యవ్వన వారిపూర సురతాబ్ధి (9-157) ప్రాసస్థానము.

తిగియు ధాతువునకు తివియు, తివుచు అను రూపాంతరము లున్నవి. ఇందు తివియు రూపమునందలి మధ్యమ - ఇకారమును తొలఁగించినచో నది తివ్యు అయి తరువాత సమీకరణముచే తివ్వు అగును. నన్నెచోడుఁ డీ రూపమును రెండుమూఁడు చోట్ల వాడియున్నాఁడు.

విట మత్స్య వ్రాతముం దివ్వుచున్. 8-58

మైఁ దివ్వఁడ లోకవర్తనకు. 9-157

దృష్టి శబ్దమునకు బహువచనము దృష్టులు. ఇందలి మధ్యమ - ఉకారము లోపించిన దృష్ట్లు అను రూపము వచ్చును. భారతమున నీ రూపము వాడఁబడినది. నన్నెచోడుఁడు దానిని ద్వితీయా విభక్తిలోఁ గూడ వాడి యున్నాఁడు.

అనిమిష దృష్ట్లను నాకి సమితి దగిలి కనుఁగొన (4-39)

కొను ధాతువునకు తద్ధర్మ ప్రథమ పురుష బహువచన రూపము కొనుదురు. ఇది కొందురు - కొందురు అను రూపములను బొందును. కాని మొదటి రూపమునకే ప్రాచుర్య మెక్కువ. నన్నె చోడుఁడు కొండురె అను రూపము వాడినాఁడు.

నీ కొన్నమరులో జగజ్జనులు గొండురె వ్రాత్యులఁ బూజ్యు లందురే. 2-34

దీనికి కొందురె అను పాఠాంతర మున్నది.

అందురు (అనుదురు) అను రూపము కూడ కుమారసంభవమున నున్నది.

మారుపు లందిన మేని కందురు. 7-123.

ఇచ్చటఁ గూడ మేని కందురని యనవచ్చును. వావిళ్ళవారి ప్రతిలో నా పాఠమే యున్నది.

బహువచన రూపముల తుది ఉకారము లోపించిన "పలువుర్" వంటి శబ్దములు నన్నెచోడుఁడు వాడినాఁడు. 1-23.

దీర్ఘము మీఁద నెఱసున్నగల రూపములు కుమార సంభవమున పెక్కు కానవచ్చుచున్నవి. నన్నయ భారతమున నిట్టివి లేవు.

వీంగు నపార సత్త్వగుణ విస్ఫురణఁ; లోంగొని పేర్మితోన్. 1-4

వీండె ఖలుండు దక్షుఁడను వీఁటిఁడి పాఱుఁడు. 2-84

వీం డేమిసేయుఁ బంచినవాం డుండఁగ; ఏసినవాం డుండఁగ 10-155

పోండిగ నగజ తపశ్శిఖ మూండుజగంబులను దీవ్రముగఁ బర్విన. 6-157

పోంక నలినీ రజస్వల సోంకిన దోషంబువాయ 8-88.

వీంక మదకరులు రెండుం దాంకె వడిం గొండఁ గొండఁ దాఁకిన భంగిన్. 12-58.

నాందగు శీతలోపకరణంబులు. 5-141.

వాన్డు (వాణ్డు) అను రూపము నన్నయకుఁ బూర్వపు శాసనములలో పలుచోట్ల గలదు.

## విభక్తి ప్రత్యయములు

డు, ము, వు ప్రథమైక వచన ప్రత్యయములు. అకారాంత పుంలింగ శబ్దములకు ప్రథమా విభక్త్యేక వచనమున డు చేరును. ఇది బిందుపూర్వకమై యుండును. ఈ డు జ్వర్ణకము మహద్వాచకము లైన కొన్ని

తెలుఁగు శబ్దములందుఁ గూడఁ గనఁబడుచున్నది. తత్సమము లందు పెక్కింటికి డుజ్వర్ణకమునకుఁ బూర్వము ఉత్వము వచ్చును. ఈవిధముగా రాముఁడు, శివుఁడు మొదలగు రూపము లేర్పడుచున్నవి. నన్నయకుఁ బూర్వపు శాసనములలో ఉత్వము మాత్రము వచ్చి డు జ్వర్ణకము రాని పాతకు; పణ్డరంగు మున్నగు రూపము లున్నవి. నన్నెచోడుఁ డిట్టి రూపము నొక్కచో వాడి యున్నాఁడు.

జలధి మహీపతి మొలనూలుగాఁ జుట్టి పాలించెఁ గలిఁ గరికాలచోడు.

కొన్ని తత్సమములకు, మహద్వాచకము లైన తెలుఁగు శబ్దములకు డుజ్జు వచ్చునుగాని ఉత్వమురాదు. నన్నయకు పూర్వమును దరువాతను వేయఁబడిన శాసనములలోఁ గూడ నిట్టి రూపము లున్నవి. (రామణ్డు; దేవడు; భీమండు). కుమారసంభవమున నన్నెచోడఁడు, గరుడఁడు అను శబ్దములు వాడఁబడినవి. వీనియందు డుజ్జునకు పూర్వముత్వము రాలేదు.

సత్కవి భువి నన్నెచోడఁ డఱె. 1-57.
హరిఁ ద్రోచికొనిపోయి గరుడండు డేగగా విడుచు భేరుండాది
విహగములకు. 4-23.

గరుడుఁడు అనుటకు గరుడి యను రూపము కూడ ప్రయోగింపఁబడినది.

గరుడి నడుము మెడయుఁ గాలును గేలును. 2-71.
గరుడి విచిత్రాంగముపై హరి యెక్క. 8.29.

'కలవాఁడు' లోని వా లోపింపఁగా నేర్పడు 'కలఁడు' అను రూపమొక్కచో నున్నది.

పురులు గలఁ డిచ్చునని. 8.140.

దేశ్యమైన అకరు శబ్దమునకు అకరువు అను రూపాంతర మున్నది ఇది ఉకారాంత తత్సమ శబ్దముల సామ్యమున వచ్చిన రూపమై యుండును.

నన్నెచోడుఁడు మూఁడు నాల్గు చోట్ల అకరువు అను రూపమునే వాడి యున్నాఁడు.

పొదిగొన్న యకరువు సెదరకుండ. 3.103.

తాలుపు (ధరించువాఁడు) అనునది స్త్రీసమము. నన్నెచోడుఁడు దీనికి డుజ్జు చేర్చి ప్రయోగించి యున్నాఁడు.

తగిలి యున్న తమ్మి తాల్పుఁ డొక్కొ. 10-56.

అదంతములు దీర్ఘపూర్వ లోపధములు నగు మహత్తుల మీఁది లు వర్ణకమునకు రు వచ్చును.

ఒండొరుల కంటె మనోభవ కేళి లోలురై. 9-153.

అదంతమును దీర్ఘపూర్వ లోపధమును కాకపోయినను అల్లుఁడు శబ్దమునకు బహువచనమున అల్లురు అను రూపము వాడఁబడినది.

తన యల్లు రందఱ చేసిన సత్కారంబులును. 2-3.

కింక పఱం జన దల్లు రి త్తఱిఁ. 8-137.

అందఱు, ఎందఱు, కొందఱు అనువాని యందలి తుది ఱు వర్ణము బహువచన ప్రత్యయమే. కుమార సంభవమున చూపఱు, పగఱఁ అను ప్రయోగము లున్నవి.

చూపఱ విదిశలు సొరఁగఁ దోలి 2-36;

చూపఱు మెచ్చి చూడఁగన్ 9-33,

శబ్దరత్నాకరమున చూపఱు శబ్దము చూపు+వారు అని విడఁదీయఁ బడినది.

భయార్తులై కూడిన పగఱఁ దమకు (10-191)

అని పగఱశబ్దము ద్వితీయా బహువచనమున వాడఁబడినది. దీనికి ప్రథమా బహువచన రూపము పగఱు అని యుండ నగును. కాని దీనిని

నన్నయ కాని నన్నెచోడుఁడు కాని యెక్కడను వాడి యుండలేదు. శ. ర. కారుఁడు దీనిని పగ + వారు అని విడఁదీసి యున్నాఁడు.

నన్నెచోడుఁడు వేఁట, ఈఁటె మున్నగు పెక్కు శబ్దములపై కాఁడు అను తద్ధిత ప్రత్యయము వాడి యున్నాఁడు. దీనికి బహువచనమున కాఱు, కాండ్రు అను రూపము లగును. నన్నెచోడుఁడు కాఱు అను రూపమునే వాడి యున్నాఁడు.

> దురము సేసిరి కైపున నీఁటె కా అనిన్. 11-151.
> వేఁటకాఱు ముట్టి వెనుకొనఁగా. 2-72.

అల్వాదుల బహువచన లకారమునకు రేఫంబును, ముందటి లు వర్ణంబునకు బిందుపూర్వక డకారంబు నగునని చిన్నయసూరి. దీనిని బట్టి ఆండ్రు అను రూపమేర్పడును. ఆండురు అను దానియందలి ఉత్వము లోపింపఁగా నీ రూపము వచ్చియుండును. నన్నెచోడుఁ డిట్టి రూపములను వాడి యున్నాఁడు.

> మగలఁ గల్వక యాండురు దొల్లి యాండురం గలుతురె. 8-151.
> వెలయాండుర జవ్వనంబు. 8.157.

అరుంధతి యాదిగాఁ బేరఁటాండ్రయి యనుచోట 9-21 ఆండ్రు అను నుత్వ లోపముతోఁ గూడిన రూపము కూడ నున్నది.

నన్నెచోడుఁడు వాండ్రు అను రూపమును వాడి యుండలేదు. నన్నయ భారతమందును ఇది లేదు. వారిరువురును 'వారు' అను దానినే ప్రథమపురుష బహువచన సర్వనామ రూపముగా వాడి యుండిరి. ర ల డాంతము లగు పదములకు బహువచన ల కారము చేరునప్పు డందలి యుత్వమునకు లోపము కలుగు ననియు, బహువచన శ్లిష్టములయి అద్విరుక్తము లైన డ కార ల కారముల క లఘు ల కారము నిత్యముగా నగు ననియు బాలవ్యాకరణము చెప్పుచున్నది. దీని వలన డ్లు వర్ణాంతరూపములు పరిహరింపఁ బడుచున్నవి. నన్నయ భారతమున నిప్పుడు ళ్లు వర్ణాంత

రూపములు కనవచ్చుచున్నవి. కాని నన్నయకు డ్లు వర్ణాంతరూపములే సమ్మతము లని ఆచార్య శ్రీ గంటి సోమయాజిగారు తెల్పియున్నారు. (ఆం. భా. వి. 403) నన్నయ కాలమునను అంతకు పూర్వమును గల శాసనములలో డ్లు, ళ్లు వర్ణాంత రూపములు రెండును గనవచ్చు చున్నవి. కుమారసంభవమున డ్లు వర్ణాంత రూపములు లేవు. ళ్లు ళులు వర్ణాంత రూపములు గోచరించుచున్నవి.

రాళు లన నెల్ల దెస వానకాళు లమరె. 6-97.
ఎలుకలు పిల్లులు లేళ్ళుం. 6-67.
వ్రేళ్ళను బొమ్మ్మఁ బోయి యాచకు లై. 7-36.
ఈ వచ్చిన పేళ్ల యందు. 2-24.

నన్నయ వలెనే నన్నెచోడుఁడును ఏఱులను రూపములే కాని ఏళ్లను ళ్లు వర్ణాంత రూపమును వాడియుండలేదు (6-115; 5-172)

నన్నెచోడుఁడు కొలఁకులు, మ్రాఁకులు, మెఱుఁగులు, వలఁకులు, ఎలుకలు మున్నగు రూపములను వాడియున్నాఁడు. ఇందలి కలు, కులు, గులు అనునవి కళ్, గళ్ అను ద్రావిడ బహువచన ప్రత్యయముల మాఱు రూపములు. అనుచిత విభాగముచే నిందలి యాద్యక్షరములు పదగతము లుగా భావింపఁబడుట సంభవించినది. అందుచేతనే ఎలుక, మెఱుఁగు, చిలుక మొదలగు నేకవచన రూపము లేర్పడినవి. మెఱుమునకు బహువచన రూపము మెఱుఁగులు. అనుచిత విభాగముచే నిది యేకవచనమున మెఱుఁగై నది. ఇందలి అర్ధానుస్వారము పోయిన మువర్ణమునకు చిహ్నమై యుండును.

"కూర్చి, ల, ను, నయో భవేద్ద్వితీయాతు" అని ఆంధ్రశబ్ద చింతా మణి కూర్చి, ల, ను, ని అను వానిని ద్వితీయా విభక్తి ప్రత్యయములుగాఁ బేర్కొన్నది. నన్నయభారతమున •కూర్చి అను ప్రత్యయము లేదు. ముద్రిత ప్రతులలో గుఱిచి, గుఱించి యను ప్రత్యయములు కనవచ్చుచున్నవి.

కుమార సంభవమున కూర్చి అను ప్రయోగము మూఁడు నాలుగు చోట్ల నున్నది. కాని అది యా యన్నిచోట్లను కూర్చు ధాతు క్త్వార్థక రూపమైన పదముగనే వాడఁబడినది కాని విభక్తి ప్రత్యయముగా వాడఁబడి యుండ లేదు. గుఱిచి, గుఱించి అను వానిని గూడ నన్నెచోడుఁడు వాడలేదు.

త్రైపురుషము దానవయైనగతిఁ బొల్పె బురాంగనలోలిఁ జూచుచున్ 8-71.

అనుచోటఁ బురాంగన అను ప్రథమా బహువచన రూపము ద్వితీయార్థమున వాడఁబడినది. పురాంగనల నని యర్థము. ఇట అజడము ద్వితీయకును ప్రథమ వాడఁబడినది. కాని వావిళ్ళవారి ప్రతిలో "పురాంగనలోలిఁ జూచుచోఁ" అను పాఠము కనఁబడుచున్నది.

కై సేయు, విభూషించు అను వాని క్రియారూపములకుఁ గర్మలైన పదములకు ద్వితీయా విభక్తికి బదులు షష్ఠీ ప్రత్యయమైన కు వాడఁ బడినది.

రోహణాచలపతి కూహించి వరరత్న సంచయంబున విభూషించునట్లు 1-49.
పడఁతులు కై సేసి రచలపతి సుతకెలమిన్ 8-14.

ద్వితీయా ప్రత్యయమైన 'ను' జడవాచకములకు తృతీయాసప్తమ్యర్థములందు పలుచోట్ల వాడఁబడినది.

కామాసక్తి నాసక్తమై 1-100 (కామాసక్తితో)
గణనాథుం డుర్విఁ జన్మించినఁ 1-109 (ఉర్వియందు)
కూఁతులఁ జూడఁగ నరిగె నతికుతూహల బుద్ధిన్ (బుద్ధితో) 1-111.
వనధిఁ గల నగములు (1-117) (వనధియందు)

నన్నెచోడుఁడు చేత, చే, తోడ, తో, తోడుత, చేసి, మై, న అను ప్రత్యయములను తృతీయార్థమున వాడి యున్నాఁడు.

నిజభుజ శక్తిచేతం జెఱిచి 10-132 (కరణార్థము)
తారకాసురుచేతం బరాజితులై 4.47 (కర్త్రర్థకము)
వీనిచేత సురవరులు పెక్కుమాఱులు పరిభవపడిరి (12-150) హేతువు.

వలరాజు సురరాజుచేత నపార సత్కారంబులు గొని (4-54) గ్రహ్యాది యోగము.

తెమ్మెరలచే నల్లాడు లేఁదీఁగ (11-58) హేతువు.

శిలీముఖహతిచే సుమనోదర్పంబు చెడుట (12-124) కరణము.

వరదుచే వరము వడయ (5-73) గ్రహ్యాదియోగము.

దృగ్విలాసము మృగంబులచే.... ఇల్లడల్ గలయఁగఁ బెట్టె 6-91.

అనుచోట చే - దెస, అను నర్థమున వాడఁబడినది.

సర్వేశుతోడ నెన్నిసాళులు వెట్టఁగా నెన్నెదీవు 7.27 తుల్యార్థము.

తమతమ రాజ్యచిహ్నములతోడ వెలసి 8.36 సహార్థము

వేదరావములతోఁ గిన్నర గంధర్వ గీత లులిసె 12-91.

కొండఁ గొండతోఁ దాఁకినగతి 11-140 కరణము.

తోడ - మీఁద అను నర్థమున వాడఁబడినది.

ఎలుకతోడి కోపమున 2-58; వానితోడి పగన్ 4-15.

సహార్థమున తోడుత అను ప్రత్యయము వాడఁబడినది.

వేళ్లతోడుతఁ గల్పవృక్షముల్ వెఱికించి 4-11.

నన్నయ దీని నెచ్చటను వాడియుండలేదు. కాని అరణ్యపర్వమున (2-71). నా తోడుతఁ గడునిడుములు వడఁజాలవు - అనుచో నది పాఠాంతరముగా నీయఁబడినది.

చేయు·ధాతు క్త్వార్థకరూపమైన చేసి - చేత అను నర్థమున వాడఁబడినది. ఇది సాధారణముగా తృతీయార్థకమైన 'న' తరువాతఁ గాని ద్వితీయా ప్రత్యయముల తరువాతఁ గాని వచ్చుచుండును.

మా పుణ్యమునఁ జేసి వచ్చుట 3.102; సామదానములఁ జేసి జయింతురు 10-189.

తృతీయార్థమున మెయి, మై, న అను ప్రత్యయములు కూడ వాడఁబడినవి.

అమనిఁ బిల్చి వేగమెయి (తో) 4-85; నిరుపమకీర్తిమైఁ దనరి (తో) 7-13.

వచ్చె వేగమునఁ గడంగుచుఁ 11-68; వ్రేఁగునఁ జివ్వంకలు వంగ 9-113.

కొఱకు, కయి చతుర్థ్యాస్స్యుః - అని ఆంధ్రశబ్ద చింతామణి.

నన్నయభారతమున కొఱకు అను ప్రత్యయము లేదు. ఆదిపర్వమున నది రెండుచోట్ల పాఠాంతరములం దున్నది.

ఒక్క యువతి కొఱకు 8-93; ఒరుల నొప్పి కొఱకు 3-210.

కుమారసంభవమున 8-136 వచనములో ఎడకొఱ కెడనొచ్చి చిల్లతర్కంబులాడుచు, అను వాక్యమున నది కనఁబడుచున్నది. దీని కర్థమేమో తెలియకున్నది. ఎడకొఱకు అను దానికి ఎడకారకు అను పాఠాంతర మున్నది. తార్పుకాంద్రకని యర్థము. ఇంకెక్కడను కొఱకు ప్రయోగింపఁబడి యుండలేదు. కై అను ప్రత్యయము రెండుచోట్ల నున్నది.

దక్షుండను నిద్దురాత్మునకై (2-81)

బడరునకై నవయనేమి ప్రళయము వచ్చెన్ 7-39.

నన్నయభారతమున కు + అయి అనువాని కలయిక వలన కయి యేర్పడుచున్నట్లు తెలియుచున్నది. కుమార సంభవమున నొకటి వచన మందును, వేఱొకటి యతితో సంబంధము లేనిచోటను నుండుటచే దాని స్వరూపము నిర్ణయించుట కవకాశము లేదు.

యుద్ధముచేసిరి భటులు శౌర్యదర్పోన్నతికిన్ 11-124.

అనుచోట షష్ఠికి ప్రత్యయము కై యను నర్థమున వాడఁబడినది.

సంప్రదానంబునం జతుర్థియగు నని చిన్నయసూరి కాని అట్టి యెడ చతుర్థికి మాఱుగా షష్ఠియే తఱుచు ప్రయోగింపఁబడు చున్నది. నన్నెచోడుఁడును సంప్రదానమున కు ప్రత్యయమునే వాడినాఁడు.

మత్పుతన్ హరునకు నిత్తు 7-234.

కుమార సంభవమున పొంటె అను ప్రత్యయము కానరాదు.

'పట్టి, వలన, కంటె' అనునవి పంచమీ విభక్తి ప్రత్యయములు. (ఆం. శ. చిం.)

నన్నయభారతమున వలెనే నన్నెచోడుని కుమారసంభవ మందును పట్టి అను ప్రత్యయము కనరాదు.

దిగర్థకమైన వలను శబ్దము నుండి యేర్పడిన వలన ప్రత్యయము అపాయ భయ త్రాణ గ్రహణ వారణా ద్యర్థములందు వాడఁబడినది.

> అమ్మహాదేవి వలన లబ్ధ వరప్రసాదుఁడై 1-71.
> మీరు భిక్షువలని భయంబున 2-41.
> తమ కుమ వలన న్నిలుకడ యగు నని 3.42.

వలన 'దెస' అను దిగర్థమునఁ గూడ పెక్కుచోట్ల వాడఁబడినది.

> మలయానిలంబు నీ వలన రాదు 5-165.
> మా వలన దోసము లేదని 8-16; నారీమణి వలనఁ బర్వురాగ మొక్కొ 8-107.

దీనినిబట్టి నన్నెచోడుని కాలమున నప్పుడప్పుడే వలను పదత్వమును క్రమముగా వీడుచు ప్రత్యయత్వమును బొందుచుండెనని భావింపవచ్చును. వలన కొన్నిచోట్ల హేత్వర్థమునను (చేతవలె) కొన్నిచోట్ల 'నుండి' యను నర్థమునను గూడ వాడఁబడినది.

> నారదువలన విని (నారదునుండి) 2-49; నీ వలన సతులపురులు వొలిసెఁ గాక (నీచే) 7-36; ధూమము క్తకబంధముల వలన మొగిఁ గ్రమ్మ 11-181 (నుండి) కొలను వెడలిరి జలకేళి వలనఁ దనిసి (చే) 9-91 నీ వలనన కాని యొరునకు సాధ్యంబుగాదు (చేతనే) 4-47.

కు, ను అను ప్రత్యయములు కొన్నిచోట్ల పంచమ్యర్థమున వాడఁబడినవి.

> పాసితి మీకు నింతతోన్ 6-19.
> బ్రహ్మాండ నికరంబు పరమేశు జలమూర్తి నుదయించు నల్ప బుద్బుదము లనఁగ 7-27.

పంచమ్యర్థమున వచ్చు ద్వితీయకును ప్రథమ వాడఁబడును.

ఘనపటలంబు వెల్వడు వికాసిత; కండవడ మల్లన వెల్వడి 9-20.

కొలను వెడలిరి జలకేళి వలనఁ దనిసి 9-91.

ఇచ్చటి ప్రథమకు నుండి యను నర్థము చెప్పుకొనవలెను.

లో యను షష్ఠీ ప్రత్యయము కూడ నుండి యను నర్థమున వాడఁబడినది.

జలధరంబులో వెలువడు చంద్రమండలంబో 9-8.

పెక్కుచోట్ల ఎందున కుండి పదం బను ప్రయుక్తమై పంచమ్యర్థము నొసంగు చున్నది.

ఎలుక నీ కిప్పు డెందుండి దొఅకిపడియె 2.29.

నీ వెవ్వరిపని కెందుండి వచ్చితి 10.130.

అన్యార్థాది యోగజమైన పంచమికిని, నిర్ధారణ పంచమికిని కంటె వర్ణకము వాడఁబడును.

పరమేష్ఠి నీ కంటెఁ బరువిఁడియే 2-29.

క్రొవ్విరితావకంటెఁ కోమలంబగు మోము 6-13.

తొల్లిటి కంటెను జెలువ మెసఁగె 7-63. (నిర్ధారణ)

నిర్ధారణ పంచమ్యర్థమున కు వర్ణకమును వాడఁబడినది.

తన కధికుల కతిభక్తియు 10.188. తన కంటె.

తన్ను శివునికంటె నన్నెంబు గాకుండు పెటిఁగి 6-79. అన్యార్థ యోగజము

కవయఁ గాన్పుకంటె సుఖంబున్ బరికింప నొండు లేదు. 8-164.

"విరహామున కంటె దుఃఖము 8-164.

అనుచోట వలెఁ గొన్నిచోట్ల కంటెకు ముందు 'న' ఆగమముగా వచ్చుట కలదు.

కంటె కొన్ని యెడల క్రియాజన్య విశేషణముల మీఁదఁ గూడఁ గనవచ్చును.

సిద్ధియుఁ గన్నకంటె 7-13.
ఇదుగడ పడుచుండు కంటె నీ భరమెల్ల ₹ 6-5.

కొల్, కోల్ అను ద్రావిడ ధాతువుల నుండి పుట్టిన కోలె ద్రుతాంతమై విభక్తి ప్రత్యయముగా మాఱినది. నన్నయ దీనిని సప్తమ్యంతము లగు కాలాధ్వ వాచకములపై వాడుచుండును. నన్నెచోడుఁడు దీనిని సప్తమ్యంత కాలవాచకముల మీఁదనే కాక క్రియాజన్య విశేషణముల మీఁదను, ద్వితీయాంతములైన విశేష్యముల మీఁదను గూడ నుండి యను నర్థమున వాడి యున్నాఁడు.

బాలవు నీకు నిప్పటఁ గోలె 6.21; ఈ బాల తన్నుఁ దా నెఱిఁగిన కోలెను 3-102; కను చూడ్కిం గోలెను దండ నమస్కారములుచేసి 7.80.

చే, చేతలు పలుచోట్ల పంచమ్యర్థమున వాడఁబడినవి.

కుమారుచేతఁ బరాజితుండు 10-194; అబ్జగర్భుచేఁ బడసిన 10-151.

లోపల, కి, కు, యొక్క షష్ఠీ విభక్తి ప్రత్యయములని ఆం. శ. చింతామణి చెప్పుచున్నది. చిన్నయసూరి వీనికి లో కూడ చేర్చినాఁడు. కు ప్రత్యయమే కొన్నిచోట్ల కి గా మాఱును గావున, నతఁడు దానిని వేఱుగాఁ జెప్పియుండలేదు. షష్ఠీ విభక్తిలో సంబంధార్థమున అ, ఇ అనునవి చేరుచుండును. ఏమియుఁ జేరకుండ సంబంధార్థమును సూచించు ప్రయోగములును గలవు. డుజ్ఞునకుఁ బూర్వము వచ్చు నుత్వము కూడఁ గొన్నిచోట్ల సంబంధార్థమును సూచించును. ఇట్టి యెడల ని-ఆగమమునకు లోపము కల్గినదని చెప్పవచ్చును.

కు, క్కు అనునవి తమిళమునను, కె, గె అనునవి కన్నడమునను చతుర్థ్యర్థమున వచ్చు ప్రత్యయములు. తెలుఁగునందలి కు కూడ వీని రూపమే. దీని నాంధ్ర వ్యాకర్తలు షష్ఠీ ప్రత్యయముగాఁ జెప్పినను ఇది చతుర్థ్యాది బహ్వర్థముల వాడఁబడు చుండును.

కుమారసంభవమున కు - సంప్రదానార్థమునను, నిర్ధారణపంచమ్యర్థమునను వాడఁబడుట కిదివఱ కుదాహరణములు చూపఁబడినవి.

నీకు నీ నావాహించితి 1-72; (కొఱకు) ఈ మునివరులకుం జూడ గౌరిఁ దోడ్కొనిరండు 7-137 (ప్రథమార్థము. ఈ మునివరులు చూడ); మా యెత్తి వచ్చునంతకుం జిక్కనై 10-177 (వఱకు); అతనికి నలిగి 10-173 (పై); అరవిందముల కలిగి 1-91 (పై)

కరుణించు మున్నగు ధాతువుల కర్మపదములకు కు ప్రత్యయము వాడఁబడును.

సురపతికిఁ గరుణించి 10-86. గిరిపతికిఁ గరుణించి 3-83.
కులాచలంబునకు మాఱ్కొను దంభోళియుం బోలెఁ గుంజరాశునకు ననలాశుండు మార్కొని 12-14.

ఇచ్చట తో అను ప్రత్యయమును గూడ వాడవచ్చును. శబ్దరత్నాకరకారుఁ డిట్టి యెడల మాఱ్కొను అకర్మక క్రియగా సూచించినాఁడు.

కుమారకున్ శరణు చొచ్చిరి (12-127)
అంబికానందను నభిషేకంబు సేసిరి 10-19.

అనుచో షష్ఠ్యర్థమున ద్వితీయ వాడఁబడినది.

ఉప్పర మెగసిన కరణి 9-81.

అనుచోఁ గూడ నంతే. కాని యిచ్చట ద్వితీయకుఁ బ్రథమ వాడఁబడినది.

నన్నెచోడుఁడు నన్నయాదుల వలెనే పలుచోట్లఁ గర్తృపద ప్రథకు షష్ఠి వాడుచుండును.

మా చేసిన దోషంబు లేదు. 10-39 ;

లో, లోపల అనునవి అందు అను నర్థమున వాడఁబడుచుండును.

ధారాగృహంబులో విలసిల్లు. 5-148.
తననీడ నీరిలోపలఁ గని. 1-95.
నిర్మలుఁ డయ్యె జగంబు లోపలన్. 7.413.

జలధరంబులో వెలువడు చంద్రమండలంబో. 9-8.
మృదుల పల్లవ తతిలో మే లేటికొని. 5-22.

లో అను ప్రత్యయము మీఁద సప్తమీ విభక్తి ప్రత్యయ మైన న కూడ వచ్చుచుండును.

వారలలోనఁ బదుముప్వు రువిదల 1-74.
ప్రతిబింబ మెసఁగె నద్దము లోనఁ. 9-18.

నన్నయ వలెనే నన్నెచోడుఁడును యొక్క వాడి యుండలేదు.

అందు, ఇందు, న అనునవి సప్తమీ విభక్తి ప్రత్యయము లని ఆంధ్ర శబ్దచింతామణి.

'అందు' కుమార సంభవమునఁ దఱుచుగా నధికరణార్థమునందే వాడఁబడినది.

దేశములందుఁ బర్వె హేమంతము. 6-90.
రాగరసమం దాహార నిర్వృత్తియే 22-219

రాగరసము విషయమున నని యర్థము.

"వరాం గములు సోకుం బుష్కరాగ్రంబునందు" 1-100 అనుచోట అందు, తో నను నర్థమున వాడఁబడినది. సుస్వాగతాభిమత వాక్యములం దభ్యాగ తోచిత సపర్యలఁ దన్పెఁ. 7-5. ఇట వాక్యములం దనఁగా వాక్యములతో నని యర్థము.

అందునకుఁ గుమారసంభవమున స్థలార్థమున వ్యస్త ప్రయోగము కూడ నున్నది,

గౌరి నందు సురక్షితముఁగ నునిచి 3-104.
అం దిచ్చిన బిడ్డ మనకుఁ బాసె నని 2-4.
అం దింత మహనీయ రత్నసామగ్రి కలదె 3-2.

ఈ క్రింది ప్రయోగములలో లో-నుండి యను పంచమ్యర్థమును సూచించు చున్నది.

స్థలార్థక మైన అందునకు షష్ఠీవిభక్తి కు ప్రత్యయము చేరునపుడు ఉ ల ఆగమముగా వచ్చును.

అందుల కరుగు మనిన 10-18.

అం ద్వీందుల కుల చేరునప్పు డవి విశేషణము లగును.

ఇందుల యుదకంబు సేవించి. 10-56.

అందుల కోమటు లిచ్చు ధేనులన్. 7-119.

అందలి, ఇందలి అనుప్రయోగములు కుమార సంభవమున లేవు.

అందులోన నొక్కఁడు సక్కనైన 1-38.

ఇచ్చట స్థల వాచక మైన అందునకు షష్ఠీ ప్రత్యయము చేరినది. మదరాసు యూనివర్సిటీ ప్రతిలో వామాంగము లందు వుట్టి 2-40 అనుచో అందుపై పకారమునకు వాదేశము కనఁబడు చున్నది. దీనిని బట్టి యది కళగాఁ గూడ నప్పుడు భావింపఁ బడుచుండినట్లు కన్పించును. కాని వావిళ్ళవారి ప్రతిలో అందుఁ బుట్టి అనియే యున్నది.

పొలుపుగఁ జిప్పరువు గవిసె భూతల మెల్లన్. 6-100 అను ప్రయోగమున భూతలము ప్రథమా విభక్తి యం దున్నది. కవియు అకర్మక క్రియ. కావున నిట దానికి సప్తమ్యర్థము చెప్పుకోవలెను.

సుర లని నోడి దిక్పతులఁ జొచ్చిరి. 12-127-ఇట చొచ్చు ధాతువు సకర్మకముగా వాడఁబడినది. లేనిచో దిక్పతులం దని యర్థము చెప్ప వలెను. అప్పు డజడము సప్తమికిని ద్వితీయ వచ్చినదని చెప్పవలసి వచ్చును.

న అను ప్రత్యయము అందు అను నర్థముననే వాడఁ బడినది.

ధారాలి....గగనతలమునఁ బర్వెన్ 11-167.

ఇది తృతీయార్థమున వాడఁబడుట యిదివఱకు సూచింపఁ బడినది,

కుమార సంభవమున నొకటిరెండు చోట్ల పొందు ధాతువు కర్మ పదమునకు న ప్రత్యయము చేర్పఁబడినది.

ఇంత భయమున బొంద నీకేల 4-70.

ఓ, ఓరి, ఓసి, ఓయి అనునవి నన్నయ భారతమున వలెనే కుమార సంభవమందును గానరావు.

ముగ్ధలందఱున్ గలకొనఁ బాటిరోరి యిది కాటుల బ్రమాఁ కనుచున్.9-117

ఇందు ఓరి అను ప్రయోగము కలదు. కాని యిది ఆమంత్రణార్థమునఁ గాక ఆశ్చర్యార్థమున వాడఁబడిన ట్లున్నది. దీని కోయి అను పాఠాంతరము కూడ నున్నది.

అక్కట వేల్పులార! 5-80. అనుచో సంబోధనమున నారగాగము కన్పడుచున్నది. నన్నయ భారతమున నిది లేదు.

## సంధులు

1. నన్నెచోడుని కుమార సంభవమున భూత వర్తమాన కాలక్రియాజన్య విశేషణము లందును, కలుగునకు త్రర్థంబునవచ్చు కలాదేశము నందును అకాంతములైన వ్యతిరేక క్త్వార్థము లందును అత్తునకు సంధి వైకల్పికముగాఁ జేయఁబడినది.

పట్టినమ్మి 1-41; ఎనసినెడల 3-11; చేకుఱినంత కంటె 3-35; పుట్టినిల్లు 4-105; త్రొక్కినయట్లు 1-38; చూఱగొన్నయట్లు 7-104; ఉన్నయవసరంబునన్ 5-121 దృగ్దీప్తులు గల మొండొరులు 9-86; చెఱుఁగలర్థములు 10-126 చేకొనకొయ్యన 5-75; తానును లేక పలుకులును లేకయప్పుడు 6-75 చూడకయటమును 5-51; పాఱుచున్నయేఱు 1-52; కాలుచున్నట్టి దయ్యె 5-32.

నన్నయ భారతమున 'కల' కచ్చు పరమగుసప్పుడు సంధి లేని రూప మొక్కటే కనఁబడుచున్నది.

స్త్రీవాచక తత్సమ సంబోధనాంతములందే కాక యవధారణార్థ మందును వచ్చు అత్తునకు సంధిలేదు.

తానయైన రవి 1-6; మున్నయైరో 4-39.

2. నన్నయ భారతమున నొక్క కి షష్ఠికిఁ దప్ప మిగిలిన ఏమ్యా దుల యిత్తునకు సంధిలేమియే కానిపించుచున్నది. ముద్రిత ప్రతులలోనున్న సంధి సహితరూపములకు లేని పాఠాంతరము లున్నవి. కుమార సంభమున ఏమ్యాదు లన్నింటి యిత్తునకు సంధి వైకల్పికముగాఁ గనవచ్చు చున్నది.

ఏమి యెఱుఁగంగనగు 1-32 కారణంబేమి యందేని 4-80
బలహీనులయ్యు నేమగు 10-192; ఇంక నాజి నేమనియొకొ 11-56
నా కిదియేమి గహనంబని 4-52 చూచెదదియేమి చిత్ర మబల 5-123
మీరివియయియంచు 6-19; ఇదేమి చోద్యమో 6-162 ఇదేమి కారణమొ 4-59 కారణ మదేమియొకొ 7.8. రుద్ర చిహ్నాలివె 2-23.

"నిత్యమనుత్తమ పురుష క్రియా స్వితః" అని ఆం. శ. చిం. చిన్నయసూరి క్రియాపదములం దిత్తునకు సంధి వైకల్పికమని చెప్పి యుండెను. కుమార సంభవమున ప్రథమ పురుష క్రియ లందును మధ్యమ పురుష క్రియలందును ఇత్తునకు సంధి నిత్యముగా నగుచున్నది.

వచ్చిరోలి 2.62; ఇల్లడయిడి పోయిరే 10-143.
ఎదిరి వచ్చితీవు 12-96 పోయి తక్కట 5-64

ఉత్తమ పురుష బహువచన క్రియల యిత్తునకు సంధి వైకల్పికము.

తినఁగంటి మని 12-102; కంటిమాశివు 2-40

నన్నెచోడుఁడు కొన్ని విశేష్యములందును క్త్వార్థకములందును గల ఇత్తునకు సంధికావించినాఁడు. కాని యిట్టివి చాల తక్కువ.

తా డిడి ఫలంబు గొనుట (తాడి + ఇడి) 1-12 హరిగోలగటిగరు డనల మమ్మ (గరుడి + అనలము) 2-25; తగమంచాలవు (మంచి + అలవు) 6-15 పుష్పబాణునకుఁ బట్టేఁ జూచితే 8-176; (పట్టి + ఈన్ + చూచితే)

ఇట పట్టు + ఈన్ + చూచితే అని విడఁదీయ వచ్చును కాని మొదటిదే సమంజసము;

ఘనవీథిఁ బొలసాడు 9-141; (పొలసి + ఆడు) ఈ రూపము శ. ర. లో కూడ నీయఁబడినది. అందిచ్చువలె నిది శబ్దపల్లవమని భావింపవచ్చును.

పొంగెఅఁగెడు వీరుల వెనుచని (11-172) పొంగి + ఎఅఁగెడు.

అగు ధాతుక్త్వార్థక రూపమైన అయి అనుదానికి అచ్చు పరమగు నపుడు సంధిలేదు. కావున అయి + ఉ = అయియు కావలయును. ఇందలి ఇత్వము లోపించి యకారము యడాగమముతోఁ గలసినచో అయ్యు అను రూపమేర్పడును. నన్నయ వలె నన్నెచోడుఁడును ఈ రూపమును వాడినాఁడు.

ఏకాంతుఁ డయ్యు సర్వాత్ముఁడగున్ 6-24
బలహీను లయ్యు నేమగు 10-192

3. కర్మధారయమున పేర్వాదుల కచ్చు పరమగు నప్పుడు టుగాగమము విభాష నగు నని బాలవ్యాకరణము చెప్పుచున్నది. ఆంధ్రశబ్ద చింతామణికూడ నుదంతముల కచ్చు పరమగు నపుడు టుగాగమ మగునని విధించినది. నన్నయ భారతమున పేర్వాదుల కచ్చు పరమైనప్పుడు టుగాగమము వచ్చిన రూపములు లేవు. కుమార సంభవమందును పేర్వాదులపై టుగాగమము కన్పింపదు.

పేరోడ 3-10; పేరోలగము 3-7; పేరదరు 11-114

ఇట్లే తలిరు, అలరు, కారు మున్నగు శబ్దముల మీఁదఁ గూడ టుగాగమములేదు.

తలిరాకు 5-130; అలరమ్ము 3-69; తలిరెల్లులు 3-90; అలరమ్ములు 4-36; కారాకులు 6-69.

నెత్తురు, పూవు, నిలువు అను శబ్దముల మీఁదను పుగాగమము మీదను టుగాగమము వచ్చిన రూపము లున్నవి.

నిలువుటద్దము 9-17; పూవుటమ్ములు 3-103; నెత్తురు టేరులు 11-195; పరుషంపుటొడళులు 5-37.

నన్నెచోడుఁడు చదురాలను ప్రయోగము వాడియున్నాఁడు. 9-88. శ. ర. న. ఇది చదుర + ఆలు అని విడఁదీయఁబడినది. పేదాదుల కాలు శబ్దము పరమగు నప్పుడు రుగాగమమగునను సూత్రమును బట్టి యిది చదురరాలు కావలయును.

4. చిన్నయసూరి అది యవి శబ్దంబుల యత్తునకు వృత్తిని లోపంబు బహుళంబుగా నగునని సూత్రించెను. ఉదంతములగు తద్ధర్మ విశేషణము లకు మీఁద లోపము కలుగదు. ఇదంతములగు తద్ధర్మ విశేషణముల మీఁద లోపము నిత్యము.

కుమార సంభవమున భూతవర్తమాన క్రియాజన్య విశేషణములందు వచ్చు ఉన్న, నవర్ణకంబుల కది యవి శబ్దములు పరముగునప్పు డత్తునకు లోపము వైకల్పికముగఁ గనవచ్చుచున్నది.

అగుచున్న యది 5-124 కవయుచున్నది 5-151

చక్కనైనది 7-7 దోషములైనవి 10-125 ఎసఁగినయది 6-148

అట్టి, ఇట్టి, ఎట్టి, వీని, వారి, వీరి, దాని, దీని షష్ఠీ బహువచన లకారము మున్నగువాని మీఁద అది యవి శబ్దముల యత్తునకు లోపంబు నిత్యము.

కూటంబు లది 7-148.

వానియది అను లోపములేని రూపమొక్కచోఁ గాననగుచున్నది.

కామసుఖం బెల్లవాని యదియు 8-165

నీ, నా, తన, మన, మున్నగు వాని మీఁద నన్నెచోడుఁడు అది యవులను వాడిన రూపములు కానరాలేదు.

5. అనుధాతువు తద్ధర్మ క్రియాజన్య విశేషణముగా వాడఁబడు నప్పుడు కొన్ని యెడల నందలి ఉత్వము లోపించును. అచ్చులు పరము లగునప్పు డుత్వము లోపింపఁగా మిగిలిన నకారము ద్విరుక్తమగును.

నడతుమన్వారు 4-41. రుద్రుఁడన్భయము 4-61;

అలకలన్ తరుణుల నారుచు 8-179.

మెయిపూఁత బూదియ న్నింతియకాదు 7-38.

అజశిరోదళనుఁ డ న్నదరు లేదేనియు. 4-61.

దీనిని ద్రుత ద్విత్వ సంధిగా భావింపరాదు. ఏలయన నుత్వము లోపింపఁగా మిగులు నకారము ద్రుతము కాదనుటకు దాని తరువాత వచ్చు పరుషములకు సరళాదేశము కాకపోవుటయే తార్కాణము. (అలకలన్ తరుణుల)

నన్నెచోడుఁడు మన్నాళ అనుపదము వాడినాఁడు. దీనిని మను + ఆళ అని విడఁదీసినచో నిచటఁ గూడ నుత్వ లోపమును నకారమునకు ద్విత్వమును వచ్చినవని చెప్పవలెను.

విడువు మొండేని మన్నాళ విడువు మొండె 10-142.

6. కుమార సంభవమున నాలు గైదు చోట్ల ద్రుతద్విత్వ సంధి కనవచ్చు చున్నది.

త్రావికొను న్నెల మావియందు 4-107;

నవ్వుల న్నలరుల కిచ్చి 9-108.

పాడుచు న్నెలమి 9-110; సెత్తురు న్నలచితోన 11-174.

కల్లవడ న్నలుకం 12-104.

నన్నయ భారతమునఁ గూడ రెండు మూఁడు చోట్ల ద్రుత ద్విత్వ సంధి గనవచ్చుచున్నది. ధైర్యశక్తికి న్నరుదుగ - వంటి ప్రయోగములు ముద్రిత ప్రతులలో మార్పు చెందినవి.

7. బొమ్మ+ఇల్లు అనుచోట బొమ్మకు రుగాగమ మగును. బొమ్మరిల్లు. బొమ్మయందలి జడ్డకు లోపము రాఁగా బొమరిల్లు అగును. లీల చేకుర బొమరిండ్లఁ జేయనగు 3-36. అని నన్నెచోడుఁడు వాడి యున్నాఁడు.

8. త్రికంబు మీఁది అసంయుక్త హల్లునకు ద్విత్వ మగు ననియు ద్విరుక్తం బగు హల్లు పరమగునపు డాచ్ఛికం బైన దీర్ఘమునకు హ్రస్వ మగు ననియు వ్యాకరణము. నన్నెచోడుఁడు ఱణము పరమగునపుడు అ, ఈ లను హ్రస్వములుగా వాడి యున్నాఁడు.

అఱణంబ 2-8. ఇఱణంబ 2-58.

9. కుమారసంభవమున గసడదవాదేశము బహుళముగా నున్నది. తెలుఁగుల మీఁది తెలుఁగు పదములకును, దత్సమముల మీఁది తెలుఁగు పదములకును, తత్సమముల మీఁది తత్సమములకును అది వైకల్పికము.

జెడల్ పెనచికట్టి 3-91. నెలవీడు వల్వగల 5-105.
జక్కవలు పూన 4-34. మెట్టు గుదెలు పొగడలు కీలు విదిలిన 9-68
నెఱసంజ వర్వె 8-89. పొగడలు పలుపులు 4-83.
అమ్మహా ముని సనియెన్ 3-84. కిన్నరుల్ వొగడ 8-73.
అంక మాలికల్ వాడుచో 3-38. గిరిసుత విఱుదైన 3-72.
ప్రభుఁడు పిఱికి వారి కెల్లను 4-16. అసుర చిచ్చును 1-17.
ఇలఁ జిత్రము తారకకర 4-14. మనోజాతుండు ప్రీతాత్ముఁడై 4-38
మార్గ కుమార్గము 1-28.
మహాముని దర్గిరి పాలుపాలికిన్ 3-82.
ధరణీధర నందన గామవేదనన్ 5-107.

తెనుఁగుల మీఁది సంస్కృత పరుషములకు గసడదవలు రావని చిన్నయసూరి. కాని అట్లు వచ్చిన ప్రయోగములు కొన్ని కుమారసంభవమునఁ గనవచ్చు చున్నవి.

భావమ్మ నెలమి ప్రీత్యాహవముగ 1-36.

ఇట వావిళ్ళవారిప్రతిలో నెలమి క్రీడావహాముగ అను పాఠము గ్రహింపఁ బడినది.

ఏమి సిత్రము 5-88.

అట్లు, ఇట్లు, ఎట్లు, అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు, అను నవ్యయము మీఁదను అంత, ఇంత, ఎంత అను పదముల మీఁదను, గసడదవాదేశము వైకల్పికము.

కల్చినట్లు దమకంబు 8-142. చూడినట్లు గొని 10-144.
వెల్ల నైనట్లు చుక్కలు 8-186. ఇట్లు దాఁకి 12-55
ఇట్లు చనుదెంచు 2-18. ఇట్లు సనుదెంచు 7.139.
ఎట్లు గలిపింప 5-18. ఇప్పుడు సూపనొల్లక 5-76
ఇంత గడచి 3-3. ఇంతకాలంబు 4-26. ఇంత వొడమెడు 7-7,
ఇంత దల్లడంబు 4-89. ఇంత తెగఁ దలంచి 5-74.
ఎంత కొలఁది 4-74. ఎంత గలిగిన 11-135.

ఏమి అను దానిమీఁదను గసడదవాదేశము వైకల్పికమే.

ఏమి సేర్ప 1-29. ఏమి పని 2-81.
ఏమి గారు 1-104. ఏమి కారణమొ 4,59.

అట, ఇట, ఎట అనువాని మీఁద గసడదవాదేశము కానరాలేదు.

అట కొన్ని పైఁ దూలు 9-101; అట కమలలక్ష్మి 10-47;
అట కొందఱు 11-95.

4-66 పద్యమున అట వోయెదు అని వాదేశముతోఁ గూడిన రూపమున్నది కాని, దానికి అటె వోయెదు అను పాఠాంతర మున్నది.

అట, ఇట అనునవి ద్రుతాంతములుగాఁ గూడఁ గనవచ్చుచున్నవి.

విడియించిరంత నటఁ బురాభ్యంతర 8-85.
అగుచుండె నటఁ దారకాసురుండు 12-162.
చూపుచుండె నిటఁ గుమారుండును 11-100.

పెద్ద యను విశేషణము మీఁద గసడవాదేశము వైకల్పికము.

పెద్ద కాలంబు 11-49; పెద్దగాదు 8-166.

వలి సన్నుతెలరార 5-109; వెడసీర 9-61; ఒక్కగోర 10-66 అను చోట్ల యందువలె ద్వంద్వేతర సమాసంబుల నుత్తరపదంబు మొదటఁ గూడ గసడదవా దేశము కనఁబడుచున్నది.

10-92వ పద్యమున చయముల్ బాయున్ అని పకారమునకు సరళాదేశము కలదు. ఇది పొరపాటై యుండును. వావిళ్ళవారి ప్రతిలో నిట చయమున్ బాయున్ అను పాఠమున్నది.

వామాంగములందు వుట్టి (2-40) అనుచో అందు తరువాత పకు వాదేశము చేయఁబడినది. వావిళ్ళవారి ప్రతిలో అందుఁ బుట్టి అను పాఠము గ్రహింపఁబడినది.

తోడ్కొను, వీడ్కొను అను శబ్దపల్లవ ధాతువులలో కకారమునకు గాదేశము చేయఁబడలేదు

కీడ్పడు ధాతువునఁ గూడ పకారమే కనిపించుచున్నది.

కీడ్పడి తేఁకువ 5.45; కాలునిఁ గీడ్పఱచె 4.20;
కీడ్పడ మ్రొక్కుఁగాక 8.151.

చేడ్పడు, చేడ్వడు అను రెండు రూపములును గనవచ్చుచున్నవి.

చేడ్పడియున్న శశిరేఖ 7.62; చేడ్వడి రిపులం ద్రుంచిరి 11.118.

కుమార సంభవమున క్త్వార్థకములపైని, షష్ఠీవిభక్త్యంత రూపముల పైని, అవధారణార్థకమైన అకారముపైని క్రియాజన్య విశేషణముల పైని గసడదవా దేశము కనవచ్చుట లేదు.

10. కుమారసంభవమున ఆమ్రేడితము పరమగునపుడు విభక్తి లోపము కనిపించుచున్నది.

మాటిమాటి కశురగతిఁ బర్వు 12-141.

ఇంచుక కామ్రేడితము పరమైన రూపము కానరాలేదు. నాఁడు న కామ్రేడితము పరమైనప్పుడు విభక్తిలోపమే కాని అంతిమాక్షరలోపము కలుగలేదు.

నెఱి గలుగు నాఁడు నాటికి

సమాసమున నిడు కడు శబ్దముల డకారమునకు అచ్చు పరమగు నప్పుడు ద్విరుక్తటకారమగును.

వనిత నిట్టార్పుతోన జీవంబు విడిచె 11-54

తూలి వ్రేలిపడఁ గాసెఁ గట్టెండ 6-137.

కుఱు, చిఱు, నడుల డకారమునకు ద్విరుక్తటకారము వచ్చిన రూపములు లేవు.

కడు డకారమునకు క్రియాపదము పరమైనప్పుడును ద్విరుక్త టకారము కనిపించుచున్నది.

చిల్కలెల్లఁ గట్టఅమికొన గ 5-162.

అసమాసమున కడు ద్రుతాంతముగాఁ గనవచ్చుచున్నది. అట్టియెడ నది అవ్యయమై క్రియతో నన్వయము కలిగియుండును.

కడునేచిన మావిఁడి 5-107.

11. మూఁడు శబ్దమున కుత్తరపదము పరమగునప్పుడు డుజ్జునకు లోపమును మీది హల్లునకు ద్విత్వమును లుప్తశేషమునకు హ్రస్వమును వచ్చును.

ముత్తరంగలు గాఁగ 10-29; ముత్తునియలై 11.193.

రెండు, ఇరు, నలు అనువాని కుత్తరపదము పరమగునపుడు తొలి యచ్చుమీది వర్ణములు లోపించుటయు, మీఁది హల్లునకు ద్విత్వము వచ్చుటయుఁ గనరాదు.

12. కర్మధారయమున మువర్ణకమునకు పుంపులైన రూపములు కుమారసంభవమున నత్యల్పము. రెండు మూఁడు కంటె హెచ్చుగాలేవు.

పరుంపవు టొడళులు 5.37.

కొంతము + మొగ్గరంబు = కొంతంపు మొగ్గరంబు; అనుచోట తత్పురుషమునఁ గూడ పుగాగమము కనిపించుచున్నది.

13. కుమారసంభవమున అందు, ఇందు అను వానికి ఉల ఆగమము కనఁబడుచున్నది. అలిగాగమము లేదు. ఎందున కీ రెం డాగమములును లేవు.

ఇందుల యుదకంబు 10-56; అందుల కోమటులు 8-144.

స్థలార్థమున వచ్చిన ఉలగాగమముపై షష్ఠీ కు ప్రత్యయము కూడ కనవచ్చుచున్నది.

శరవణం బిందుల కరుగుమనిన 10-18.

14. 7-94 పద్యమున వాని రస ముర్విఁ వెల్లిగొండుఁ - అను ప్రయోగమున్నది. ఇది అనంతర్యార్థక రూపమువలె నున్నది. అగుచో కొనును స్థానమున డువర్ణకము పరమైనప్పుడు సున్న యైదని చెప్పవలెను. ఇట్టి ప్రయోగ మిదియొక్కటే. వావిళ్ళవారి ప్రతిలో దీనికి వెల్లిగొంచుఁ అనుపాఠము స్వీకరింపఁబడినది.

15. పద్వాదులు పరములగు నపుడు మువర్ణమునకు లోపము కాని పూర్ణబిందువు కాని వచ్చిన రూపములు కనఁబడుచున్నవి.

భరపడు 3-49; ఘనంపటిచి 4-47.

16. తద్ధర్మ క్రియల్లకు బహువచనమున వచ్చు రు వర్ణకము నుత్వం నకు లోపము కనఁబడుచున్నది.

కొలుతుర్ 10-93, అగుదుర్ 10-98

17. పోలె పరమగు నపుడు పూర్వపదము చివర నవధారణార్థక మైన అకారము కనవచ్చు చున్నది.

దంతియపోలె 7.60; తెఱఁగవోలె 3.95; వడుకవోలె 4.23.

18. చతురుపధాశుద్ధు (10-123) అనుచో చతురు-అనునది ద్వితీయా విభక్తిలో నున్నది. ఇది చతురు నుపధా శుద్ధు నని యుండ వలెను, కాని నన్నెచోడుఁడు సంధికావించినాఁడు.

## సర్వనామములు

నన్నయ ఉత్తమ పురుషైక వచనమున ఏను అను రూపమునే కాని నేను అనురూపమును వాడి యుండలే దని వ్రాఁత ప్రతులను బరిశీలించిన వారు చెప్పుచున్నారు. ముద్రిత ప్రతులలో నేను అని యున్నచోట్ల నెల్ల వ్రాఁతప్రతు లం దేను అనియే యున్నదఁట.

నన్నెచోడుఁడు కూడ ఏను అను అజాది రూపమునే యెక్కువగా వాడి యుండె నని చెప్పవచ్చును. నేను అను రూపమును గూడ నతఁడు వాడె నని భ్రాంతి గొల్పు ప్రయోగములు కొన్ని యున్నవి. కాని వానిలోఁ బెక్కుచోట్ల నది ద్రుత ప్రకృతికము తరువాత వచ్చుటచే నచ్చటి రూపము ఏను అనియే తలంప వచ్చును.

అఁట దాన నబలనైన నేనించుక 4-74 అనుచోట అఁట దానను, అబలను, ఐనన్, ఏను అని విడఁదీయ వచ్చును.

నరుఁడ వీవు నేను నరభోజనుండ 12-85 అనుచోట నిశ్చితముగా నేనను రూపము కనవచ్చు చున్నది.

నన్నెచోడుఁడు బహువచనమున ఏము అను రూప మొక్కదానినే వాడియున్నాఁడు. మేమను రూపము కుమారసంభవమునఁ గనఁబడలేదు.

నన్నయ నేమను రూపమును వాడినట్లు ముద్రిత ప్రతులలోఁ గాన వచ్చుచున్నది. నన్నెచోడుఁ డా రూపమును వాడియుండలేదు.

మధ్యమ పురుషైక వచనమున ఈవు, నీవు అను రెండు రూపములు కనఁబడుచున్నవి. బహువచనమున మీరు అను రూపమే కాని ఈరు అను రూపము లేదు.

వీరు, మీరు, వారు అను బహువచన రూపముల మీఁద మరల లు అను బహువచన ప్రత్యయము కనవచ్చుచున్నది.

ఆత్మార్థమున ఏకవచనమున తాను, బహువచనములో తారు అను రూపములను నన్నెచోడుఁడు వాడి యున్నాఁడు. తాము, తమరు అనునవి కుమార సంభవమున లేవు.

నీ, నా అను వాని మీఁద దుగాగమము కనఁబడుచున్నది. తనదు అను రూపములేదు. ఈ దు ఆగమము కాదనియు సంబంధార్థక షష్ఠీప్రత్యయ మనియు ఆంధ్ర వ్యాకరణ సంహితా సర్వస్వము పు. 1177.

వాఁడు, వారు, అది, అవి అను సర్వనామములు క్రియాజన్య విశేషణములకుఁ జేర్చుటచే వర్తమానకాల క్రియారూపము లేర్పడు చున్నవి.

కొన్నిచోట్ల అది యనునది ఊఁతపదముగా వాఁడబడినది. దాని నచ్చటఁ దొలఁగించినను అర్థభంగము కలుగదు.

> మత్తేభ విక్రీడితం బది దాక్షాయణి చూచి 1-101
> బలియులగు దది యరుదే 10-69

నన్నెచోడుఁడు ఎవ్వఁడు, ఎవ్వండు, ఎవ్వరు, ఏది, ఎద్ది అను రూపములను వాడినాఁడు. ఏరు అనురూపము కుమార సంభవమున మృగ్యము.

అత్యుగ్ర బాణ శక్తిఁ దన్నుఁ బంపుదేవ 4-45 అనుచోట తన్ను అనునది నన్ను అను నర్థమున వాడఁబడినది.

నన్నెచోడుఁడు వీండు, వాండు, అను దీర్ఘముమీఁద నెఱసున్నతోఁ గూడిన రూపములు వాడినాఁడు.

కుమార సంభవమున అన్ని, ఇన్ని, కొన్ని అనునవి అమహద్రూప ములుగాను, అందఱు, ఇందఱు, కొందఱు అనునవి మహన్మహతీ రూప ములుగాను వాడఁబడినవి. అన్నింట, అన్నిటిఁ, అన్నిటికిన్, ఇన్నింటిలో మున్నగునవి యమహత్తుల యౌపవిభక్తిక రూపములు. అన్ని అనుదాని ప్రథమా విభక్తి రూపమును కొన్ని అనుదాని ద్వితీయాది రూపములును కుమార సంభవమునఁ గానరాలేదు. అనేక శబ్దపర్యాయమైన 'పలు' విశే ష్యములకు ముందే వాడఁబడును. కొన్ని హల్లులు పరమగు నప్పు డిందలి ఉత్వము లోపించును. పల్మఱు. ఈ శబ్దమిట్లేక వచనాంతముగనే వాడఁ బడినది. పెక్కు అనునది కూడ ననేకార్థకమే. ఇది యమహద్రూపము. దీనికి విశేష్యముల ముందును వెనుకను గూడఁ బ్రయోగమున్నది.

కరణంబులు పెక్కులేక 1-105 పెక్కు మన్ననల్ 11-53

ఇది బహువచనార్థకమే యయ్యును దీనికి మరల లు చేరుచున్నది.

నిర్జర సమూహములు పెక్కుల్ 12-170 పెక్కులు రాగముల్ 6-47

నన్నెచోడుఁడు పెక్కురు, పెక్కండ్రు అను మహన్మహతీ వాచక రూపము లెచ్చటను వాడియుండలేదు. నన్నయ భారతమును పెక్కురను రూపము లేదు కాని పెక్కండ్రను రూప మున్నది.

సర్వపర్యాయమైన ఎల్ల శబ్దమునకు మహదమహదర్థములు రెండును గలవు.

ప్రియసఖులెల్ల సంతరించుచు 5-164; సురవరుల నెల్లను రావించి 2-18
అమ్ములెల్లఁ దప్పి వమ్ములయ్యె 12-37 పరిశ్రమ మెల్లఁ బాచె 9-72

నన్నెచోడుఁడు ఎల్లవారికి, ఎల్లవారికిన్ అను రూపములే వాడెను గాని, ఎల్లరు అను రూపమెచ్చటను వాడి యుండలేదు. నన్నయయు దీనిని వాడలేదు. విశేష్యము షష్ఠీ విభక్తిలో నున్నప్పుడెల్ల ఎల్ల శబ్దము దాని తరువాతనే ప్రయోగింపఁబడు చుండును.

## సంఖ్యావాచకములు

కుమార సంభవమున ఒక్క, ఒక అనునవి విశేషణములుగా వాడఁబడినవి.

ఉగ్రబాణసమూహమొ, క్కొండుఁ దప్పక గెల్వనెమ్మెయిఁగోలగోలకుఁ జొచ్చి 11-150.

అనుచో ఒక్కొండు అను రూపము వాడఁబడినది. దీనియందలి 'క్కొ' కు కోతో యతి వేయఁబడినది. దీనినిబట్టి నన్నయనాఁడు వలెనే యితని కాలమునఁ గూడ ఒక్కొ అను రూపముకూడ నుండెనేమో యను సందియము కలుగుచున్నది.

ఒక శబ్దమునకు మహదమహన్మహతీ రూపము లిట్లున్నవి.

| మహత్ | మహతీ | అమహత్ |
|---|---|---|
| ఏక | | |
| ఒకండు-ఒకని | ఒక్కత-ఒక్కతె | ఒకఁడు, ఒక్కొండు |
| ఒక్కఁడు,ఒకరుండు | ఒక్కర్తు | ఒక్కండు, ఒకటి, ఒక్కటి ఒండు |

నన్నయ మహద్వాచకమున ఒక్కరుఁడు అను రూపమునే కాని ఒకఁడు అనురూపమును వాడలేదనియు, దాని నతఁ డమహద్వాచకమందే వాడెననియు, నిప్పటి ఒకటి యను నమహద్వాచక రూపమతని కథితము కాదనియు నభిజ్ఞులు చెప్పుదురు. కాని ముద్రిత ప్రతులలో నట్టి రూపములు కనవచ్చుచున్నవి,

నన్నెచోడుఁడు ఒకఁడు అను రూపమును మహదమహద్వాచకార్థములు రెండింటను వాడినాఁడు. అమహదర్థమున ఒకటి అను రూపము కూడ కుమార సంభవమందున్నది.

చెలఁగుచుఁ జాటి యొక్కొకటిఁజేరి 4.106

వారి మేనులన్ మానుగఁ గూర్చు నొక్కటిగ 4-69

ఒండు అను రూపము కుమార సంభవమున అన్య మను నర్థమునఁ గనఁబడుచున్నది. ఆమ్రేడితము పరమైనప్పుడది ఒకటి యను నర్థమును గూడ నిచ్చుచున్నది. ఒండు పెక్కుచోట్ల నమహదర్థకమే. దాని కొరు చేరిన రూపము మాత్రము మహదర్థక మగుచున్నది. దీనికి బహువచనమున ఒండొరులు అనునది రూపము. ఇది ప్రథమావిభక్తిలో నెక్కడను గనఁబడ లేదు. ఒండొరుం, ఒండొరు కంటెన్, ఒండొరులఁ వంటి రూపము లున్నవి. ఒండొరువులఁ అను రూపము కూడ వాడఁబడినది.

సఖులొండొరువులన్ బదరికొని 5.150

ఒండునకు బహువచన రూపము ఒండ్లు.

నన్నయ భారతమున కొండొక అను రూపమున్నది. దానికొకా నొక యని యర్థము. నన్నెచోడుఁడు దానిని వాడలేదు. కాని ఒండొక అను రూపమును వాడినాఁడు.

ఒండొకభంగి సురంగమయ్యె 3-76

ఎక్కటి అను పద మొక్కఁడే, అసహాయుఁడై, అను నర్థమున వాడఁబడినది. ఇది విశేషణముగాను అవ్యయము గాను గూడ నున్నది.

ఎక్కటి వీరుఁడు 11-40. దనుజారి నెక్కటిఁ దలపడి 11-101 (అవ్య)

కుమార సంభవమున ఎక్కట అను రూపముకూడ నున్నది.

భూభార మెక్కటఁ దాల్చి పరఁగువాఁడు 7-129.

నన్నెచోడుఁడు మొదలుగ మొదలుగాఁగ మొదలి అను రూపము లను వాడినాఁడు.

తాన మొదలి సూత్రధారుఁ డై 12-146.

అను ప్రయోగమును బట్టి మొదలు షష్ఠీ విభక్తికమే. కాని దీనికి ంటి, టి అను ప్రత్యయములు చేరిన రూపములు కుమారసంభవమున లేవు.

రెండు అనునది కుమార సంభవమున సంఖ్యావిశేషణముగను విశేష్యముగను గూడ వాడఁబడినది.

రెండు పువ్వులుగాఁ గోసి 2-66.

రెండు వీళ్లయందు 11-40.

హరునకు రెండు రెండొకొ గజాజినమున్ దహనాంబకంబు 8-26.

రెండు-ఇరు అను మూలరూపము నుండి యేర్పడినది. దీనికి రూపాంతరము ఇను. కుమార సంభవమున ఇనుమడించు అను క్రియాపదము తప్ప ఇను తోఁ గూడిన యితర ప్రయోగములు లేవు. ఇను + మడి + ఇంచు అను వాని కూడికచే ఇనుమడించు ఏర్పడినది. ఇరు అను విశేషణము తరువాత వచ్చు విశేష్యము లేకత్వ బహుత్వములు రెండింటఁ గాన నగుచున్నవి.

అదియుఁగా కిరుసంజల నాడు మరులు 7-38.

ఇరు తరువాత వచ్చిన వాగు అన్నిచోట్ల నేకవచనమందే యున్నది.

ఇరు వాగున్నతి నార్చి యార్చి 11-136

చని చేతు లిరువ్రెయిఁ గూల్చి చేతుల॰ 12-175

అనుచోట ఇరు ద్రుతాంతముగా గోచరించుచున్నది. ఉత్తరపదము పరమగునపు డిరులోని ఉ కొన్నిచోట్ల లోపించును.

ఇర్వది 1-74.

నన్నయ రెట్టి యను పదమును రెండురెట్లను నర్థమున వాడినాఁడు. నన్నెచోడుఁడు దానిని వేఱుగా వాడలేదు. కాని ఇంచు చేర్చి క్రియగా వాడినాఁడు.

శ్రమాంబు కణ తతి రెట్టించె ననఁగ 11-27.

రెండునకు ఇద్దఱు, ఇరువురు అనునవి మహన్మహతీ రూపములు ఈ రెండును నన్నెచోడుఁడు వాడి యున్నాఁడు.

మూఁడు సంఖ్యా విశేషణముగా వాడఁబడినది.

మూఁడు లోకములఁ బుట్టని పూనికి 4-69.

మూఁడున కుత్తరపదము పరమగు నపుడు డుజ్లోపమును, లుప్త శేషము దీర్ఘమునకు హ్రస్వమును, మీఁది హల్లునకు ద్విత్వమును గలుగును.

ముక్కొయ్యలు 11-40. ముత్తరంగలు 10-20.

ముత్తునియలు 11-193.

మూఁడునకు మువ్వ రనునది మహన్మహతీ రూపము. ముగ్గురు, మూగురు అను గకార సహిత రూపములు కుమారసంభవమున లేవు.

నాలుగు శబ్దము సమాస పూర్వపదముగా నున్నప్పుడు నలు అను రూపాంతరమును బొందును. ఇందలి ఉకారము కొన్ని యెడల లోపించును.

పన్నుఁడంచు నల్వలఁకులఁ బాటి 11.66

నలుగడలుం బరికించి 5.46

నన్నయ భారతమునందు (వ్రాఁతప్రతులలో) వలెనే కుమార సంభవ మందునను ఐదు శబ్దము కనరాదు.

ఏనూఱు వింట్లున్ 12.96. ఏఁబంద్ర సుతల 1.74.

అను ప్రయోగములు కలవు. వీనిని బట్టి ఏను శబ్దమున కుత్తర పదము పరమగునప్పుడు ను లోపమును లుప్తశేషమునకుఁ బరుషము పర మగునప్పుడు నుగాగమమును వచ్చునని తెలియుచున్నది.

ఆఱున కార్వు రనునదియు, ఏడున కేడ్వు రనునదియు మహన్మ హతీ రూపము, వావిళ్ళ ప్రతిలో ఏడ్గురను రూప మున్నది; 1-74. ఏడు అమహ ద్రూపము 9-32; 10-27.

ఎన్మిది 12-169 అనునది అమహద్రూపము. ఎనిమిది యందలి ని లోని ఇ లోపింపఁగా నేర్పడిన రూపమిది.

పది అమహద్వాచక రూపము. పదుంద్రు 1-74 మహన్మహతీ రూపము.

నన్నెచోడుఁడు వాడిన యితర సంఖ్యావాచక రూపములు.

| మహన్మహతీ రూపములు. | అమహద్రూపములు. |
|---|---|
| పదుముప్వురు 1-74. | ఇరువదియొక్క 1-53. |
| పన్నిద్దఱు 11-86. | ఏమాఱు 12-96. |
| ఇర్వదేడ్వుర 12-59. | |
| ఏఁబంద్ర 1-74. | |

ఆఱునకుఁ బది పరమగునప్పుడా హ్రస్వమగును.

వేయి అనుదానికి వే అనునది మూలరూపము. ఉత్తరపదము పరమగు నప్పు డిది కనిపించును.

వేదలల 3-26.

వే అను దానికి సముచ్చయార్థక మైన ఉ చేరఁగా వేయు అను రూప మేర్పడును.

నయనాబ్జములు వేయుఁ బొలయుచుండ 8-31

వేయి ఔప విభక్తికము. వేయిటి కధీశుఁడు 1-84.

కోటులు—మహావీరుఁడు గసివెస వేయుఁ గోటులు 12-27

మహన్మహతీ వాచకముల పై పురు - అనునదియే కాని గురు అను రూపము నన్నయ భారతమందు వలెనే కుమార సంభవ మందును గానరాదు. ఇల్లే పూరణార్థమున అవ కూడఁ గానరాదు.

## తత్సమములు :

గరుడఁడు, నన్నెచోడఁడు అను ఉత్వ రహిత రూపములను గూర్చియు, నన్నె చోడు అను డు ౹జహిత రూపమును గూర్చియు నిది వఱకుఁ జెప్పఁ బడినది. ఏకాదశాశ్వాసము 101 వ పద్యమున చెప్పఁబడిన రాక్షస యోధులలో మరులఁ డొకఁడు. ఇదియు గరుడఁడు వలె నుత్వ రహితమైన రూపమే. నన్నయవలెనే నన్నెచోడుఁడును దూత శబ్దమును ఉత్వ దు౹జహిత మైన స్త్రీ సమముగా వాడియుండెను.

ఏ నమరదూత 10-131.

అసుర శబ్దమును నన్నెచోడుఁడు స్త్రీసమముగాఁగూడ వాడినాఁడు.

తన రౌద్ర వేషంబు గని భీతి నసురలు 11-97.

సురశబ్దము సంస్కృత సమాసమున స్త్రీ సమము కాదని చిన్నయ సూరి. ఇంద్రాది సురలలోన 3-80 అనుచోట కుమార సంభవమున నది సంస్కృత సమాసమునఁ గూడ స్త్రీసమముగా వాడఁ బడినది.

మూర్ఖ శబ్దమునకుఁ దత్సమముగా మూర్ఖు అను డు ౹జహిత రూపమును నన్నెచోడుఁడును వాడినాఁడు. మూర్ఖును బండితుండగు 10-94. మూర్ఖుఁడు కూడ నని యర్థము.

మూర్ఖుఁడను ప్రయోగము కూడ నున్నది.

ఉద్బంధ విహారి మూర్ఖుఁడన బ్రాహ్మఁడ నీవధికారివే మహాన్ 9-28

పై వాక్యమున బ్రాహ్మఁడ అను ప్రయోగమున్నది. బ్రాహ్మణుఁ డనుటకు బ్రాహ్మఁ డనునది అపభ్రంశ రూపము. ఇది యిప్పుడును వాడుకలో వినఁబడుచున్నది.

చిన్నయసూరి మిత్రపాత్రాదులు మహద్వాచకములు వైకల్పికముగాఁ బుం లింగ తుల్యము లగు నని చెప్పెను. కాని నన్నెచోడుఁడు నన్నయ వలె వానిని పుంలింగ తుల్యములుగా మాత్రమే వాడెను.

అకారణ మిత్రుఁడు పాత్రుఁ డిమ్మహిన్ 2-108.

సర్వసత్త్వ మిత్రులు పాత్రుల్ 6-61.

చారిత్రుండు పాత్రుం డిలన్ 10-204.

సుచరిత్రుఁ బాత్రు 11-212.

ఆభరణావతార శబ్దములు మహద్విశేషణము లైనప్పుడు కూడ ము వర్ణకాంతములుగాఁ గనఁబడుచున్నవి.

కావ్యరత్న భూషణం బమృతాంశు భూషణావతారం బై విలసిల్లు జంగమ మల్లికార్జునదేవు 1-56.

నన్నెచోడుఁడు నన్నయ వలెనే ఉకారాంతము లైన గురు ప్రభు శబ్దముల పై డు, వు లు చేర్చిన రెండురూపములను వాడినాఁడు.

గురువున కిష్టదైవమునకున్ 1-50. సద్గురుఁడన 1-60

విభుశబ్దము పై డుజ్జు మాత్రము కనబడుచున్నది.

జనవిభుండు 1-52

నన్నెచోడుఁడు వాల్మీకి శబ్దమును వాల్మీకుఁ డనియు, వాసుకి శబ్దమును వాసుక్యుఁ డనియు, గరుడ శబ్దమును గరుడి అనియు వాడి యున్నాఁడు.

ఆదికవి వాల్మీకున్ 1-17. వాల్మీకి వ్యాసాదులనుచో వాల్మీకి యను ప్రయోగము కూడ నున్నది.

వాసుక్యుఁ గవ్వము త్రాడై గిరి సుట్టఁ బంచె 2-37.

తరుణీ అను శబ్దము నందలి ఈకారము హ్రస్వము కాఁగా తరుణి యను తత్సమ రూప మేర్పడును. నన్నయ తరుణియ అను రూపము వాడి యున్నాఁడు. నన్నెచోడుఁడు తరుణియ అను రూపమునే కాక విట విటియలు, వనేచరియలు అనురూపములను కూడ వాడియున్నాఁడు.

తద్వనేచరియలు రాఁపఁబోవుచు 6-44. వనేచరీ-వనేచరి-వనేచరియ.

విటవిటియలు నిల్చిరి 8-120. విటీ-విటి-విటియ.

అంగాదులకుఁ దప్ప సంయోగోపధంబులకు జీప్ ప్రత్యయంబు లేమిం జేసి మీననేత్రి - పద్మనేత్రి యిత్యాదు లసాధువు లని బాలవ్యాకరణము. నన్నెచోడుఁడు నేత్ర, అలక మున్నగు వాని మీఁద జీ ప్ప్రత్యయము చేర్చినాఁడు.

కుటిలాలకి 6-143; రోలంబాలకి 8-38; వనజనేత్రి 4-70.
విశాలనేత్రి 5_24. నీల కుటిలాలకి 5_24.

బాలకి అను శబ్దమును గూడ నన్నెచోడుఁడు వాడినాఁడు.

అబ్జాలకి మొగమెత్త దలస భావన నుండున్ 5-171.

గౌరి శబ్దమునకు విశేషణముగా అంభోవాసి అను పుంలింగరూపమును వాడినాఁడు. అంభోవాసిని యని స్త్రీలింగరూపము.

అంభోవాసి యైన గౌరి 1-107.

'నిర్మోహ' అనుటకు నిర్మోహి అను రూపము వాడినాఁడు.

నిర్మోహివై తెగ విడిచె దమ్మ 6-30

అమహద్వాచకము లైన అకారాంత శబ్దములకు 'ము' వర్ణకము చేరును. చరిత్రాదుల మువర్ణకమునకు లోపము బహుళముగా నగునని బాలవ్యాకరణము. నన్నెచోడుఁడు చరిత, వేగ, తరంగ, స్ఫురణ శబ్దముల ము వర్ణకమునకు లోపము కలిగించి వానిని స్త్రీసమములుగా వాడినాఁడు.

భవోగ్ర వ్రతచరితయు 1-68; వలరాజామనిఁ బిల్చి వేగమెయి 4_85
కంధి తరంగలు మూర్తిఁ దాల్చెనా 11-70; వజ్ర మహాస్ఫురణ మయిం
దొంగలించి పొదలిన భంగిఁ 7-101.

చిన్నయసూరి తరంగ శబ్దమును చరిత్రాదులలోఁ జేర్చెను. నన్నయ భారతమున తరంగ శబ్దము సిద్ధసమాసములం దెచ్చటను ము వర్ణక రహితముగా వాడియుండలేదు. నన్నెచోడుని కుమార సంభవమందును సిద్ధ సమాసములలో మువర్ణక రహితరూపము కనిపింపదు. దీనినిబట్టి 'తరంగ'

శబ్దమాచ్ఛిక స్త్రీసమమే యని చెప్పఁ దగియున్నది. తరఁగ దీని రూపాంతరము.

చామర — ఆ ముఖలక్ష్మికిఁ బెట్టెడు చామరలన 3-68.

మణిహేమదండ చామరలు వొలియ 8-36.

చిహ్నా — కామచిహ్నాలు మెయి సురంగంబుగాఁగ 9-46.

తమతమ రాజ్య చిహ్నాములతోడ 8-33 (ముపర్ణకసహితము)

సంరంభణ — హేరంబుండు సంరంభణన్ 12-117.

ఉత్పల — విలోచన రుచు లుత్పలల్ 5-167.

అను శబ్దములందుఁ గూడ ము లోపము కలిగించెను.

రూప, శంఖ శబ్దములకు ము లోపమైనప్పు డుత్వము కలుగును; రూపు, శంఖులు.

శంఖులు భిందివాలముల్ 12-5. ఆయువు వచ్చిన చిత్రరూపులో 7-124.

పై ప్రయోగమున రూపు సిద్ధసమాసమునఁ గూడ వాడఁబడినది.

అక్షిశబ్దమును కర్మధారయ సమాసమున నన్నెచోడుఁ డక్షమని వాడెను.

మీనాక్షి లోలాక్షముల్ 8-11.

జీవి అను పదము జీవమను నర్థమున వాడఁబడినది.

కోమలి జీవి విడిచె 8-175.

తటిత్త్విషలు నించి అనుచో 3-44 త్విషా (అకారాంత స్త్రీలింగము) వాడఁబడినది.

ఈట్ శబ్దము ప్రథమైకవచన రూపము ఈట్ ఉగాగమమును దుది హల్లునకు ద్విత్వమును రాఁగా ఈట్టు అగును.

తారకసు రేట్టు కరివోరన్ 12-172.

విద్విట్ శబ్దమునకు ద్వితీయైక వచనము విద్విషమ్. అంతిమ మకారము లోపింప విద్విష. ఉత్వడుజ్జులురాఁగా విద్విషుఁడు అగును.

సురపాలక విద్విషుఁ దారకాసురున్ 4-30.

దుస్తృణద్యోతి విద్యుతముగాదు 7-126.

అనుచో విద్యుత్ శబ్దము ద్వితీయైక వచనాంత తుల్యముగా వాడఁబడినది.

మోక్ష శబ్దమును నన్నెచోడుఁడు మోక్షుఁడు = మోక్షము కలవాఁడు అను నర్థమున వాడినాఁడు.

సరసిరుహాక్షు మోక్షు 12-210.

త్రిశిరశ్శబ్దమున కంత లోపమును ఉత్వడుజ్జులును గలిగినవి.

త్రిశిరుఁ డను దనుజ నాథుఁడు దాఁకెన్ 12-63. విశదయశుఁడు 2-110.

తృణ శబ్దము త్రిణరూపముతో వాడఁబడినది.

సభావిభవంబు త్రిణంబకాఁ గైకొని 10-61.

అంభోజరాగ త్రిణానీక 6-103.

జగత్ శబ్దమును నన్నయవలెనే నన్నెచోడుఁడును జగము అను రూపముతోనే కాని జగత్తు అను రూపముతో వాడియుండలేదు.

ఇన శశితేజంబుల జగ మనిశము 4-24; జగములెల్లను 4-70; జగంబు లోపలన్ 7-13.

చిన్నయసూరి సాంతముల తుది స కారమునకు లోపము బహుళముగా నగునని సకారాంత నపుంసక శబ్దములకు సకారములున్నట్టియు లేనట్టియు రెండు రూపములు నుండునని చెప్పి బహుళగ్రహణముచే పయస్సు, సరస్సు, వయస్సు అను వానికి మాత్రము సకారలోపము లేదని నిర్దేశించినాఁడు. నన్నయ పయః ప్రభృతులు కాక మిగిలిన వానికి సకార లోప రూపములను మాత్రమే వాడియున్నాఁడు. శిరసు\, ధనుసు\

మున్నగు రూపము లాతని భారతమునఁ గానరావు. నన్నెచోడుఁడును ఒక మనశ్శబ్దమును తప్ప మిగిలిన వాని నన్నిటిని ము వర్ణకముతోఁ గూడిన యేకరూపములుగా మాత్రము వాడినాఁడు. మనశ్శబ్దమునకు రెండు రూపము లున్నవి.

సతివియోగాగ్ని మనములో సంతతంబు 3-87; మనసునకున్ సుఖా స్పదము 7-127.

మనంబు తన్మనోబలమున 9-38; మనసు లురులుకొల్ప 3-14.

ఆతతమణి రుచిరనభము 2-14; ముక్త లతను తేజములు వెలుంగ 4-7

కలిత పుష్పరజము 3-12; విరసంబైన తపంబు 4-26; తపము 4-89.

ఘోరతపంబు 4-18; ఆయువు వచ్చిన చిత్రరూపులో 7-124.

పాచు తమ మోషధీ ప్రభాభాతి 7-129. తమము 8-189;

నభంబు వొల్పుగాన్ 8-89. నభమందు సురరాజు తేజ మడరి 12-75

మురువక్షము నో ప్రచ్చును 12-84. తేజము 12-224-

కదియ నురమునం దొడఁగోరు 3-26.

సద్యః అను నవ్యయము వ్యస్తముగా సద్యము అని వాడఁబడినది.

సద్యమిష్ట ఫలదు 1-12.

నన్నెచోడుఁడు కోమల, నగ్న, పక్వాది విశేషణ శబ్దములను విశేష్యములుగా వాడినాఁడు,

తనుకోమలంబుఁ దీఁగలదెస 6-91. నగ్నంబుతోడనుండు 7-38; 10-39.

పక్వంబునకు వచ్చి 10-47. ఈ ప్రయోగ మిప్పుడును వాడుకలో నున్నది.

కుమారసంభవమున కర్మము, శ్రమను మున్నగునవి ప్రథమైక వచన సహితముగనే కనబడుచున్నవి 4-11; 9-72.

యథాక్రమము భక్తిపూర్వకము మున్నగు వాని నిప్పుడు మన మగు ధాతు తుమర్థరూపము చేర్చి వాడుచున్నాము. కుమారసంభవమున వీనిపై విభక్తి ప్రత్యయములు కనఁబడుచున్నవి.

యథాక్రమంబున హోమంబు సేయం దొడంగిరి 2–11
భక్తి పూర్వకంబున 9-39.
నిలిచె సురాసురాధీశు నెదుర నాగవేశ్వరుండు 8.22
గవేశు భుజంగమరాట్కటకుఁ డెక్కి 8-28

ఇచ్చట గో శబ్దమునకు బదులు గవ శబ్దము వాడఁబడినది. ఆప్టే నిఘంటువున గవేశ్వర రూప మున్నది.

మధుర, సుభగ మున్నగు విశేషణములకు మాధుర్యము, సౌభాగ్యము అనునవి భావార్థక రూపములు. నన్నెచోడుఁడు వీనిపై మరల భావార్థక తప్రత్యయమును వాడినాఁడు.

తద్రసమాధుర్యత నూపునట్లు 7-94
సౌభాగ్యత మెఱయు చునికి 8-52

సాహసము కలవాఁడు సాహసి. నన్నెచోడుఁడు సాహసుఁడై అను పదమునే వ్యస్తముగా సాహసము కలవాఁ డను నర్థమున వాడినాఁడు.

సాహసుఁడై పులిమీఁద నెత్తి భీకరముగఁ జుట్టుముట్టె 7-301

హృ ధాతువునకు హృత అనునది భూతకాల క్రియాజన్య విశేషణము నన్నెచోడుఁడు హరిత అను రూపమును వాడినాఁడు.

సంహరిత పతంగ సంఘము 6–134

అకారాంత స్త్రీలింగమైన కరుణాశబ్దమునకు కనికరమని యర్థము. అది తెలుగున కరుణ అను రూపము పొందును. కరుణ మనఁగా శోకము లేక ఒక రసము. నన్నెచోడుఁడు కరుణ మను పదమును కనికర మను నర్థమున వాడినాఁడు.

కరుణము పుట్టి తమ్ముఁ బొడగట్టి శమించితిన్ 10–139

ఆభస్మాంగి రానర్హుఁడే 2–21 అను వాక్యమున భస్మాంగి అను పదము ప్రయోగింపఁ బడినది. భస్మముతోఁ గూడిన శరీరము కలవాఁడు శివుఁడు అని యర్థము. భస్మాంగుఁ డనుట సరియైన రూపము.

ద్వితీయాశ్వాసము 13 వ వచనమున సర్వాంగీణ ప్రణాములై, పరమేశ్వరానుజ్ఞాతులై, దివ్యవిమాన రూఢులై అనునవి వనితలకు విశేషణములు. అవి యన్నియు పుంలింగ రూపమున నున్నవి. ప్రణామలై, ఆరూఢలై అని యుండవలెను.

నన్నెచోడుఁడు పథిన్ శబ్దమును పథ అని అకారాంతముగాఁ గూడ వాడినాఁడు.

పథశ్రమ మార్చుచు వచ్చె 1-126; 11-27

ఎదురువచ్చి పథిశ్రమ మెల్లఁ బాచెఁ 9-72

సకారాంత నపుంసక లింగ శబ్దములను నన్నెచోడుఁడు పెక్కు చోట్ల నజంత శబ్దములుగా వాడియున్నాఁడు.

చతుమదనేంద్రియములు 6-68 చతుః

స్థిరభావోగ్ర తపోగ్ర తేజమున 6-151 తపః. ఎఱ్ఱాప్రెగ్గడకూడ నృసింహపురాణమున తపోగ్ర అను రూపము వాడినాఁడు.

నరుల మనోద్గత స్నేహ రసాబ్ధులు 11-27 మనః + ఉద్గత

పటురజస్తమయుత ప్రదోషతా విభాతి 11-77 తమః + యుత

నన్నెచోడుఁడు కొన్ని చోట్ల కేవల సంస్కృత శబ్దములతో వికృతి శబ్దములను గూర్చి సమాసములు వాడియున్నాఁడు.

అతిశయ రాగోపచిత వలరాజపల్లవ రచితోభయ మేఘడంబరంబుల పోలెన్ 3-57.

వచ్చి యీవన లచ్చితో 5-123 మరుహరునకు నీకు హస్తిమశకాంతరము 6-9.

నుంత్రకాటుక దగన్ ఫాలాతుఁ గూర్పింప 6 96; చౌషష్టికళాసంయుతుఁడు 6-169.

రమ్యమగు సుశగజ్జెల పగిదిగాఁగ 8-22; అమర తేమ పాలకడలిలో నిల్చిన భంగివోలె 8-127.

జలజాత కైరవోత్పల కలహారాది గంధంబులు 9-72

చనుపక పుష్పావలి చేఁబట్టుకొనుచు 9-120

ఉమా యవ్వన వారిపూర సురతాబ్ధి వివర్ధితుఁడై 9-157

పుడమిపుఁడుఱ ధనాఢ్యుఁడును 11-44 వీరమద్దెలలునులిపె 11-59

శబసంకులమున వెక్కిరి కొఱప్రాణులయిన వీరులు 11-128 శవఅనుటకు శబ అని వాడఁబడినది. కొఱప్రాణులు తెలుగు సంస్కృతముల బహువ్రీహి సమాసము.

అరద సూత రథ్య కోదండ కేతన రాజితోన 12-51

కలకంఠ గణమని 12-103 అరదసమూహిహైవెచి 12-171

హరుషాశ్రుధారలఁ 12-213 అదిబోడ 12-218

నన్నెచోడుఁడు వాడిన జన్నసాల (2-17; 2-66) జవ్వనసిరి (3-53) కలకంఠుఁడు (6-28) వన్నెకాంతలు (6-45) తానదీవియలు (8-44) పద్దవనము (112-194)

మున్నగు సమాసములను గ్రామ్య సమాసము లనుట కంటె ప్రౌఢ వ్యాకరణము ననుసరించి యజ్ఞశాల; యౌవనశ్రీ; గరళకంఠుడు; వన్య కాంతలు; స్థానదీపికలు; పద్మవనము అనువానినుండి పుట్టిన తద్భవ సమాసములని చెప్పవచ్చును.

కళ వికృతి కస. దీనికి కోల కలువఁగాఁ గసగోలయైనది 2-25.

వనేచరీ; విటవిటీ అను వానిని నన్నెచోడుఁడు ఇయాంతములుగా వాడినాఁడు.

వనేచరియలు 6-44; విటవిటియలు 8-120.

కంబశబ్దము స్తంభభవము. దీనికి కట్టు కలిపిన కంబపుఁ గట్టు అగును. నన్నెచోడుఁడు ము లోపింపఁజేసి కంబకట్టని వాడినాఁడు.

నన్నెచోడుఁడు కొన్ని సంస్కృత శబ్దములందుండు సంయుక్తాక్షరముల నడుమ నచ్చు చేర్చి వింతరూపములను వాడినాఁడు.

| | | |
|---|---|---|
| అర్హ | =అరుహు; | వధాద్యాపదల కరుహు 2-80 |
| బర్హి | =బరిహి; | బరిహి కేశభరంబున. |
| కల్హార | =కలహార; | కైరవోత్పల కలహారాది (సిద్ధసమాస మధ్యగతమై యున్నది). |
| హర్ష | =హరుష | హరుషాశ్రు ధారలన్. |

నన్నెచోడునికి తమిళ కన్నడములతోఁ గూడ నధికమైన పరిచయమున్నట్లతఁడు వాడిన పెక్కు తమిళ కన్నడ పదములను బట్టి నిరూపింపవచ్చును. అతని కావ్యమందలి కొన్ని తమిళ కన్నడ పదము లిట నొసంగఁబడుచున్నవి.

తమిళ పదములు :

| | |
|---|---|
| అఱమ పొఱుండు ప్రక్కలు విఱుగ నగుచు 7-17. | అఱవై =దుష్టత్వము. |
| ఇక్కుముట్టి చక్క నెక్కంగ మఱచి 2-73. | ఇక్కు =నడుము. |
| నా మనమునఁ బాయని పతి నురియినుదాఁకక నన్నుఁ దాఁక నేయుచు నునికిన్ 8-148. | ఉరి =మంట, ఎరి (కన్న) |
| తత్తనూద్యుతి మణిభూషణ ద్యుతుల కొప్పముతో మెఱుఁగిఁగ 8-56. | ఒప్పమ్ = అందము, ఒప్ప (కన్న) |
| కులిరుగొన మేన నెత్తిరి 5-149. | కుళిర్ = శైత్యము. |
| దానవ కులబలంబు నేల కొడివడంగ 11-80 | కొడు = వంకర. |
| వేచి సమ్మదలీల వీచు తెమ్మెరలతో 9-46. | తెం + ఎరల్ =దక్షిణపు గాలి |
| దొంతులు సేరి నాయి దోర్వ నేర్చుఁ 1-29. | నాయి = కుక్క. |
| కలయఁగదనము లోవన్ నెక్కి రి 11-128. (క్రిక్కిఱిసిరి) | నెరుక్కం = సమ్మర్దము. |

| | |
|---|---|
| ఓలిన పేర్బిందులు రాలఁ జూచె 11-58 (చెమట బిందువులు) | వేర్వై. |
| నవ్వుల నమ్మలరుల కిచ్చి (వావిళ్ల ప్రతి) 9-108 పువ్వులకు | మలర్ (త) |
| శృంగార రాజ్య లక్ష్మికి **ముడి** గలపిన గతి 9-13. | **ముడి** = కిరీటము. |
| దంతముల్ **మురిసి** పడం 12-175. ముక్కలై. | **మురి** = ముక్క. |
| నీ పనిచిన వాని **వేలగొని** పైఁబడఁ జేసెద 4-43 | వేలై = దాస్యము. |

కన్నడ పదములు :

| | |
|---|---|
| సత్కృతి **యగుర్వగుఁ** గాకిల 1-38. అతిశయము | అగుర్వు (క) |
| **అరగొని** పర్విశాలు 12-94. వేగము | అర |
| నెమ్మనం **బరల** 10-81. వికసింపఁగా | అరలు |
| **అఱ** లేక కొన్న వృత్తులు 10-126. ధర్మము | అఱ |
| వరుస **నలఁతికిఁ** దెచ్చిరి వెరవు మెఱసి 9-10 మితికి | అళవు; అళవె |
| వరుణుఁ **డలుకుచు** 2-74. చలించుచు | అలుకు; అలుంకు |
| **ఉప్పయనము** సేసినట్టి యొఱపున 3-70. ప్రయాణమునకు ముందుచేయు పరస్థానము | ఉప్పయణ |
| కామకేళి సలుపఁగాతరితె 1-98. ఉత్సహించె | కాతరిసు |
| **కెలసము** = పని | కెలస |
| కెడ్బెరసై = అడ్డదిడ్డముగాఁ బడి | |
| **కేనములే** కనిసేసి రీసునన్ 12-144. | కేణ |
| **కొలఁదివే** ళ్లిరవుగాఁ గూర్చె 6-132. | కొళవేర్ |
| కారుమొగుళుల **గడనములై** 12-123. సమూహములై | గడణ |
| పెన్నెఱివేణులు **సప్పటిం** (రిం) చుచుఁ 8-101. తట్టుచు | సప్పరిసు |

| | |
|---|---|
| మెల్లన **చేతరించుచు** 5-66 మూర్ఛతేరుచు | చేతరిసు |
| పలు **దట్టములు** వెట్టుం 12-172. | తట్టు = బాధ |
| **తల కెడమైనట్లు** మదన దర్పోన్నతులై 9-76. తల క్రిందైనట్లు | తలకెళగాయి |
| ఎలయు **తుంతుర్వని** 9-72. నీటితుంపురులు | తంతుర్వని |
| అనవరతము దొప్పఁ దోఁగి యరుణాంగుండై 19-206. | తొప్పనె = అధికము |
| యజ్ఞ తల **పందల** యెత్తిరి 2-79. పచ్చితల | పసు + తల |
| భువనంబుల **వారికిం బడి** సేసి 10-118, జీతమునకు నిర్ణయించి | పడి |
| **పరళులెత్తియున్న** పరుషంపు టొడళులు 6-37. కాయలు కాచియున్న | పరళులు = రాలు |
| పొంకం బటి తలరి **పెలర** 12-68. కంపింప | పెళర్ |
| **మేఘ డంబరంబుల** పోలెన్ 3-57. గొడుగులు | మేఘడంబర |
| **మొసరు** మునుఁగఁ గొనుట 1-12. పెరుగన్నము | మొసరు |
| **సడగరంబవు** లెమ్మోగి వీళులెత్తఁగాన్ 11-6. తొట్రుపాటు | సడగర |
| చంపి **ససియాడిరి** 12-105. తెంపాడిరి | ససి = సస్యాద్యుత్పాటనే |
| శీతగిరి మీఁద మదకరుల్ **సీవరించు** 3-7. కోపమునఁ జీత్కరించు | సీవరిసు |
| **నెరవు** లేకని నఱిమి చచ్చిన ఫలమున 1!-164. సహాయము | నెరవు |
| కానవె **సోరతంబునకు** 11-6. ఆహారము | సోరతం |
| హంసతిలకంబుఁ గబరిఁ బూన్చి 9 13. రాగిడిబిళ్ళ | హంసతిలకం |

మండనాంగానోకహములు. ఇవి కల్పవృక్షముల వంటి చెట్లు. ఇవి గృహవస్త్ర భోజన మండన దీపాదులగు వస్తువుల నొసంగుచుండు నని జైన కవుల కన్నడకావ్యములందుఁ జెప్పఁబడు చుండును. నన్నెచోడుఁడా సంప్రదాయము ననుకరించినాఁడు.

"గ్రామాన బండ్లకును ఆ వృక్షముల మీఁద నిలఁబడిన స్త్రీలకును గల పోలిక (నన్నెచోడునిచే) ఈ కవిచే పలుమారు వర్ణింపఁ బడినది.'' ఇది తమిళ సంప్రదాయము.

కవి గమకి వాది వాగ్మిలు - తమిళాలంకార గ్రంథమగు నవనీత పాట్టియన్ నందీ భేదము చెప్పఁబడినది. కవి, గమకిన్, వాది, వాక్కి ఎన్ఱ వగై యుం.

అంకమాలికలు = స్తోత్రరూప రచనలు.

ఆంధ్ర కవులు సామాన్యముగా వాడియుండని కొన్ని వింత పదము లను గూడ నన్నెచోడుఁడు వాడుక చేసియున్నాడు.

గండబేటము 4-36; మగలంజియలు = 8-143; బేటంబేటముగా 1-76 కనుబేటంబు 10-33; కూఁతంగతులు 8-2; కుక్కిదము 5-127

## ఔప విభక్తికములు

నన్నెచోడుని కుమారసంభవమున ఇ, టి, ంటి, తి అను నాలుగౌప విభక్తిక ప్రత్యయములతోఁ గూడిన రూపములును గనఁబడు చున్నవి.

నీరు శబ్దమునకు ఇ అను ప్రత్యయముతోఁ గూడిన రూపములే అధికముగాఁ గనవచ్చుచున్నవి.

నీరి నడుము దెంప 8-135; నీరికేగు పాలుపుగన్ 10-22; నీరిలోరయం బునఁ గ్రుంకెన్ 1-95; నీరిలోనఁ బడియుండఁగ 1-119; నీరిలోపలఁ గని 1-95; హారి నీటఁ బవ్వడింప 8-118 అనుచో టి ఆదేశము కనఁబడు చున్నది.

ఏమి శబ్దమునకు టి ఆగమముగను, ఆదేశముగను వచ్చినరూపములు రెండు నున్నవి. కాని ఆదేశముగా వచ్చిన రూపములే హెచ్చు.

ఇదేమిటఁ జనునని (అగమము) 8-147.
పాశుపతము దొడుగ నేటికి 2-60; 4-28; 4-50.
ఊఁవర లేటికి నాడెదు 7-34; శతధార కేటిది 10-173.
కావదియేఁటి మాట 10-27; దురాగ్రహ మేఁటికి 10-190.

అనుచో టి అర్ధబిందు పూర్వకముగా నున్నది. హళ గన్నడమున ఏమి అను దానికి ఏమ్ అను రూపమున్నది. దానికి టి చేరఁగా ఏంటి అయి తరువాత ఏఁటిగా మాఱియుండును.

నన్నయ నాఁడు వలెనే నన్నెచోడుని నాఁడును గొన్ని యిప్పటి యౌప విభక్తికము లనౌపవిభక్తికములుగాఁ గనఁబడుచున్నవి.

ఈశ్వరురూ పెదురం బ్రసన్నమై 8-22; 12-172 ఎదుట అనురూపము లేదు.
బయల నుండియు 3-15. బయట అను రూపము లేదు.
పెద్దయుం బ్రొద్దునకు 10-10. ప్రొద్దుటికి అను రూపము లేదు.

కన్ను ఇప్పు డౌపవిభక్తికము. నన్నయభారతమున దీని యౌప విభక్తిక రూపము లేదు. కుమారసంభవమున - కనుఁగంటఁ జూచి రఁట 7-60; నుదుటి కంటిమంట 10-5; మున్నగుచోట్ల ంటి ఆదేశముగా వచ్చిన రూపము లున్నవి. కేలు శబ్దమున

కేలు గేలుతోఁ బెనఁచియు 12-70.

అనుచో అనౌపవిభక్తిక రూపము వాడఁబడినది.

ఒడలు శబ్దమునకు ఇ చేరును. ఒడలి 7-77; 5-110; 5-101. పగలు శబ్దమునకు ంటి ఆదేశముగా వచ్చును. పగలింటి కట్టెండ, కొలను శబ్దమునకు ఇ చేరును.

కొలనికి 10-20; కొలనిఁ 9-78.

ఎన్నఁడు, కాలు, నెత్తురు, ముల్లు, వ్రేలు, మన్ను మున్నగువానికి కుమారసంభవమున నౌపవిభక్తిక రూపములు ప్రయోగింపఁబడి యుండ లేదు. ఇప్పు డివి యన్నియు నౌపవిభక్తికములే.

## క్రియలు

కుమార సంభవమున ఆంధ్ర శబ్ద చింతామణిలోఁ జెప్పఁబడిన ఉపకృతి, పరిణతి, సంవృతి భేదములైన త్రివిధ తత్సమ క్రియలును గలవు. వీని కన్నిటికిని ఇంచు గాగమ మగును. కొన్ని ధాతువుల కించుక్కునకు బదులు ఇల్లు చేరుచున్నది. (అనురాగిల్లు; గర్జిల్లు; భేదిల్లు మొద). ఇవి సాధారణముగా నకర్మకములుగా నుండును. ఇంచు, ఇల్లు అనునవి చేరిన ఆచ్ఛికధాతువులు కూడఁ గొన్ని యున్నవి (కావడించు; ఎంగిలించు; అగ్గలించు; ఓసరిల్లు మొద). ఇల్లు నందలి జడ్డకుఁ గొన్నిచోట్ల లోపము కలుగుచుండును (ముచ్చిలు). ఇంచుక్కునకును, భూతకాల ప్రథమ పురుషైక వచనమున వచ్చు వక్రంబునకును గొన్నిచోట్ల నియుడాగమము కనఁబడుచున్నది (ధరియించు; పడియె; చనియె.).

కొన్ని క్త్వార్థక, వ్యతిరేక క్త్వార్థక, తుమున్నర్థక రూపముల మీఁదను విశేష్యముల మీఁదను వేయు, కొను, పుచ్చు, వైచు, ఉండు, కొల్పు, ఎత్తు, రేఁగు, పడు, అగు మున్నగు ధాతువులు చేరుటచే నేర్పడు శబ్ద పల్లవ ధాతువులు కుమార సంభవమునఁ బెక్కు గలవు.

తూలియుండు (9-126) తాకకుండు (11-161) వడియుండు (6-17)

పాదిగొన్న(3-108) ఎత్తికొని(12-130) నెలకొని(12-142) చేకొనిన(6-82)

చీఁకటిగొల్పు (9-10) ఓజగొల్పుచు (8-141) అరిగొల్పు (12-157)

త్రిప్పివేయు (7-108)

కలియవైచు (6-69) వ్రాలవైచు (10-171) పుడికివైచిన (6-3)

భాసురంబగు (5-115) పొరవగు (1-37)

చేయనెత్తు (7-40)

చెలరేఁగు (5-53) నలిరేఁగు (4-105)

వెల్వడు(9-20) అదరిపడు(10-61) తలపడు (11-101) చేడ్వడు (12-151)

నన్నయవలెనే నన్నెచోడుఁడును బెక్కు ధాతువులకు తెంచు అను ధాతువును జేర్చి క్రియారూపములను వాడియుండెను.

పొరయ నరుగుదెంచెఁ దరువనస్థలి 6-33, 1-91; 12-202

తెరల నెత్తుదెంచె నట్టి సమయంబున 12-100; 10-177

సురపురి కేగుదెంచె శివసూతి 10-117

విరహాంబతి క్రాంతంబగు దెంచు చెలింగి 5-130

సకళత్రంబుగాఁ జనుదెంచి 1-114 చనుదెంచిరి 2-9

పరమేశ్వరావాసంబు సొత్తెంచి 5-15 చొత్తెంచె 4-84

లీలోద్యానంబున కరుగుదెంచిరి 9-94

ఆస్థాన రంగంబు దఱియం జొత్తెంచి 4-37

విరథుండయి వేగమ పాఱుదెంచె 12-57 నడతెంచు 8-67

మొగములఁ బేర్చిందు లెగయుదెంచె 9-133

వారల్ ప్రియుపుత్తెంచిన 8-102

ఉరు కుచాగ్రంబు లొండొంటి నొత్తుదేర 9-143

ధాతువుల మీఁదనే కాక తెంచు ధాతువు తో, వెను, పఱ, మై మున్నగు వాని మీఁదఁ గూడఁ గనఁబడుచున్నది.

కుమారసంభవమున ఈడఁబోవక; తడఁబడ; తోడ్తెచ్చు (తోడితెచ్చు) ఒడఁబడు; మిన్నక; ఉఱఁడు; ఉఱక; తొడు మున్నగు ధాతు రూపములు కనఁబడుచుండుటచే నంతకు ముందు ఈడు, తడు, తోడు, ఒడు, మిన్ను, ఉఱు, తొడు అను ధాతువులుండె నేమో యని యూహింప వచ్చును. నన్నయ భారతమందుఁ గూడ నీ రూపము లున్నవి. అందుచే నవి యప్పు డుండినను గ్రమముగా వానికి సంబంధించిన కొన్ని రూపములు మాత్రమే శేషించి మిగిలినవి వాడుకనుండి తొలఁగినవని యూహింప నగును. వానిలోఁ గొన్నిటికి వేఱు విధమున నిష్పత్తి చెప్పుట కవకాశ మున్నది, ఒడలు+పడు; అంత్యవర్ణలోపము; ఒడపడు; ఒడఁబడు; తోడి

తెచ్చులోని తోడి సహార్థకమైన తోడ లేక తోడు కావచ్చును; తడయు + పడు; అంత్యవర్ణలోపము; తడపడు; తడఁబడు.

కుమార సంభవమునఁ గనవచ్చునన్ని కాలముల క్రియారూపములు క్రింద నొసంగఁబడు చున్నవి. ఆ కాలమున నున్నను అవసరము లేమిచే అతఁడు ప్రయోగింపనివి కొన్ని యుండవచ్చును.

## వర్తమాన కాలము

తెరలనెత్తు దెంచుచున్నవాఁడు 10-177 త్రిభువనముల రేవుచున్నవాఁడు 11-103; వెలుంగుచున్నవారు 5-143
విరహవ్యంజకం బగుచున్న యది 5-124
ప్రియుం గలం గవయుచున్నది 5-151;
భయపడుచున్నది లోకమంతయుఁ 7-23
మానిని రూప చరిత్ర లుదారసమం బగుచున్నవి 7-9.

పైరూపము లన్నియు ప్రథమపురుషకు సంబంధించినవి. ఇవన్నియు క్రియాజన్య విశేషణములపై సర్వనామములు చేర్చుటచే నేర్పడినవి. ఇతర పురుషలందు వర్తమానకాల రూపములు కనఁబడలేదు. తచ్ఛబ్ద వకారము లోపించిన వచ్చుచున్నాఁడు వంటి రూపములు కుమార సంభవమున లేవు. అది యవులు పరంబగు నపు డత్తునకు లోపము వచ్చిన రూపములే హెచ్చు, లోపము రాక యడాగమము కలిగిన రూప మొక్కటే యున్నది.

వర్తమానార్థమునఁ దద్ధర్మ రూపములు వాడఁబడుచుండె ననుట కీ క్రింది పద్య ముదాహరణము.

ఉదరెడు మోవి ముత్పులకలొత్తెడు నూరులుఁ గేలుఁ జన్నులుం
గదలెడు మేనఁ జెంజెమట గ్రమ్మెడు నూర్పులు నీల్గెడుఁ ముదం
బొదవఁ బ్రియుం గలం గవయుచున్నది యిత్తటినేల నిద్ర దె
ల్పెదరని యంతరంగగతి భేదము దెల్పె విదగ్ధ ముగ్ధలన్. 5-151.

భూతకాల క్రియాజన్య విశేషణములకు సర్వనామములు చేర్చుట చేతను ధాతువులకు భూతకాల ప్రత్యయములు చేర్చుట చేతను భూతకాల క్రియలేర్పడును.

కట్టినవారు 7-118. చక్కనైనది 7-7.
నిల్పినవాఁడు 12-192. ఐనయది 1-116.

ఉండుధాతువు భూతకాల క్రియాజన్య విశేషణము ఉండిన, ఇది ఉన్న అను రూపాంతరమును గూడఁ బొందును.

నిత్యుఁడై యున్నవాఁడు 2-29. హిమవంతంబున నున్నవారు 4-47.

చేదాద్యర్థ నాతంబైన యుండునకే యున్నాదేశమగునని చిన్నయసూరి. (క్రియా ప్ర 57.)

పై వన్నియుఁ బ్రథమపురుష రూపములే. క్రి. జ. విశేషణములకు సర్వనామములు చేర్పఁగా నేర్పడు రూపములు మధ్యమోత్తమ పురుషములందుఁ గానరాలేదు.

పతిఁబాసి తెగువ లేకున్న దాన 5-53.

ఇది యుత్తమ పురుషరూపము. ఇది వర్తమానకాల రూపమైనను గావచ్చును.

ప్రత్యయములు చేర్పఁగా నేర్పడిన భూతకాల క్రియారూపములు పెక్కున్నవి.

పాఱె 2-74 ; పఱచె 2-75 ; కారనముచేసిరి 2-78
వెడలె 2-42 ; పడసె 2-29 ; పడమోదిరి 2-79
దొఱకిపడియె 2-29. కనియెఁ 1-128. దండించిరి 2-80,
తెచ్చితి (వి) 2-26. మీ రెక్కడ మాయమైతిరి 5-80.
ఇచ్చితి (వి) 3-18. కంటిమి 2-40
పోయితి (వి) 5-64. పరిభవింపఁబడితిమి 10-47.
చేసితిఁ ; ఓర్చితిఁ 4-44.

పడు, కను, కొను, చెడు మున్నగు ద్వి లఘుధాతువులకు వక్రము పరమైనప్పు డియుడాగమము వచ్చిన రూపము లున్నవి.

కొన్ని భూతకాల క్రియ లన్యకాలములను సూచించుచున్నవి.

వరదుఁ బూజించెఁ బసిఁడి తామరల గిరిజ 3-108.

ఈ సందర్భము నందలి యితర పద్యములలోఁ గవి పరిచర్య సేయు చుండె, కొలుచుచునుండె అని శత్రర్థకము మీద భూతకాలమందలి ఉండె వాడియుండెను. ఇవి ఆంగ్లమునందలి Past Continuous అర్థము నొసంగుచున్నవి. పై ప్రయోగము నందలి పూజించె అనుక్రియ పూజించు చుండె నను నర్థమున వాడఁబడినది.

నీవలనన కాని (ఇది) సాధ్యంబు కాదు కావున నిన్నుం బ్రార్థించితిమి 4-47

ప్రార్థించుచున్నామని యర్థము.

శివపద పంకజార్పణము సేసితిఁ బాసితి మీకు నింతలోఁ 6-19.

పాసితి ననఁగా పాయుచున్నానని యర్థము.

అనలాక్షుఁ డలిగెనేని - ఇచ్చట భూతకాల క్రియ భవిష్యదర్థమున వాడఁ బడినది 9-161.

## తద్ధర్మార్థక క్రియలు.

ధాతువునకీ క్రింది ప్రత్యయములు చేర్చినచో తద్ధర్మ క్రియారూపము లేర్పడును.

| | ఏక. | బహు |
|---|---|---|
| ప్రథమ ; | ను, ఎడుఁ, | దురు |
| | ఎడిఁ | ఎదరు |
| మధ్యమ ; | దువు | దురు |
| | ఎదవు | ఎదరు |
| ఉత్తమ ; | దును | దుము |
| | ఎదను | ఎదము |

కుమారసంభవమున నీ క్రింది రూపములు కనవచ్చుచున్నవి.

| | ఏక. | | బహు. | |
|---|---|---|---|---|
| ప్రథమ : | నేర్చున్ | 1-29 | | |
| | పొలుచుఁ | 1-121 | అభినందింతురు | 1-17 |
| | పాలించెడున్ | 4-12 | వెదకెదరు | 2-30 |
| | నడపెడి | 4-24 | అందురు | 7-123 |
| | ఉండెడున్ | 12-224 | మెఱయుచుండుదురు | 6-120 |
| మధ్యమ : | అనియెదు | 2-24 | | |
| | పల్కెదు | 2-34 | | |
| | చనుదెంతే | 10-174 | | |
| ఉత్తమ : | చేతు | 1-5 | ఎత్తుదుమొ | 2-54 |
| | చేయుదున్ | 2-6 | తన్పుదుము | 11-60 |
| | ప్రతిష్ఠింతు | ..-34 | | |
| | నిల్పుదు | 1-46 | | |
| | విస్తరించెద | 1-48 | | |
| | కొలిపెద | 4-42 | | |
| | సంహరించెదన్ | 2-50 | | |

చు వర్ణముతోడి దుగ్గకారము తకారమైన రూపములు పెక్కున్నవి. ద్విత్వ చు వర్ణము తోడి దుగ్ధకారము ద్విత్వ తకారమగును. (మెత్తురే 4-65) చేయు ధాతువు మీఁది దుగ్ధకారమునకుఁ గూడఁ గొన్నిచోట్ల తకారము వచ్చినది (చేతు 1-5; చేతురు 11-186).

చూచుదము అను దానియందలి చు ద లకు తాదేశము కాఁగా చూతము అగును. నన్నెచోడుఁడు అమహాదర్థములకుఁ బ్రథమా విభక్తిలో వచ్చు 'ము' ను వలె నిచ్చటి 'ము' ను గూడ బిందుపూర్వక బు వర్ణముగా మార్చినాఁడు. దాని సామ్యమున దీనినిఁ గూడ నతఁడట్లు చేసియుండును.

పవిధార గెల్పు సూతంబని తా గిరి వైౖ వజ్రము నోర్చిన 10-119.

అను ధాతువునకు తద్ధర్మమున బహువచనమందు అనుదురు అగును. ఇట ను స్థానమునకు పూర్ణబిందువును, దకు డా దేశము నగును. అందురు.

అందురు అను రూపము కూడ నున్నది (9-130). కొందురె 2-34; దురు - లోని చివరి ఉకారము లోపించిన రూప మొక్కచో నున్నది. అగుదుర్ (10-98) మధ్యమ పురుషైక వచనమున వచ్చు ఎదవు - దువు అను ప్రత్యయము లందున్న వకారము లోపించును. అనియెదు, చను దెంతు మొదలైన రూపము లిట్లేర్పడినవే.

తద్ధర్మ క్రియలు భూత భవిష్యద్వర్తమానార్థములందేకాక తాచ్ఛీల్య సాతత్యాద్యర్థము లందును వాడఁబడినవి.

వర్తమానము : నెగడింతు 1-47; అనియెదు 2-24; పల్కెదు 2-34; (ఇప్పుడ) సంహరించెదన్ 2-56; పల్కెదు 4 59; వనవెదు 5-88; క్రమ్మెదు 5-151; పొడమెదు 7-7; చెనసెదు 12-20.

భూతము : అనున్ 2-28; పొల్చున్ 3-42; అమరున్ 3-43; అగు 6-117; చుట్టున్ 12-183. మొద.

భవిష్యత్తు : నిల్పుదు 1-46; విస్తరించెద 1-48; చేయుదు 2-6; తెచ్చెదన్ 2-58 చేయు 3-30; చేసెదన్ 3-41; అగున్ 9-158; ఈఁగుదున్ 11-42.

సాతత్యము : అభినందింతురు 1-17; పొలుచున్ 1-121; ఉండు 7-38; నలుపుదురు 10-24.

తాచ్ఛీల్యము : దోర్పనేర్చుఁ 1-29; విరియించు 4-104; రోసెదున్ 6-61; కబళించు 6-99; రోయు 8-158;

సంభావన : జయింతురు 10-189.

సంప్రశ్నము : సహింతురె 2-28; చేయునె 3-26; ఓపునే 4-73; పోవునే 5-61; నిల్చునే 3-150.

ఆశీస్సు : ఉండెదున్ 12-224; ఇత్తురు 12-225.

తద్ధర్మ క్రియాజన్య విశేషణములపై సర్వనామములను జేర్చుట వలనఁ గూడ తద్ధర్మక్రియా రూపము లేర్పడ వచ్చును. కాని కుమార సంభవమున నట్టి రూపములు మిక్కిలి తక్కువగా నున్నవి.

ఎనఁగఁ జనుదెంచువాఁడు దేవేంద్రుఁ గంటె 8-74

జీవమింక నేమి సేయుదాన 5-92.

## భ వి ష్య త్కా ల ము

పెక్కు తద్ధర్మార్థక రూపములు భవిష్యదర్థమున వాడఁబడినవి. కేతన పలుకును, పలుకుదురు మున్నగువానిని భవిష్యత్కాల క్రియలుగను, అడిగెదుఁ, అడిగెదరు మున్నగు వానిని వర్తమానకాల రూపములుగను నుదాహరించెను. దీనిని బట్టి కలానుబంధమును భవిష్యత్తున వాడు నాచార మతనినాఁటి కింకను స్థిరపడలేదని భావింపవచ్చును. తుమున్నర్థక రూపము నకు కలానుబంధమును జేర్చి దాని కీ క్రింది ప్రత్యయములను జేర్చినచో భవిష్యత్క్రియా రూపము లేర్పడును.

| | | |
|---|---|---|
| ప్రథమ : | డు మహత్ | రు (మహన్మహతీ) |
| | దు (మహతీ-అమహత్) | వు (అమహత్) |
| మధ్యమ : | వు | రు |
| ఉత్తమ ; | ను | ము |

నన్నెచోడుఁ డీ రూపముల నెచ్చటను వాడినట్లు కనఁబడదు.

భవిష్యత్కాల క్రియాజన్య విశేషణమున కీ క్రింది సర్వనామ రూపములను చేర్చుటచేఁ గూడ భవిష్యత్కాల క్రియ లేర్పడును.

| | | |
|---|---|---|
| ప్రథమ : | వాఁడు | వారు (మహన్మహతీ) |
| | అది (మహతీ-అమహత్) | అవి (అమహత్) |
| మధ్యమ : | వాఁడవు<br>దానవు | వారలు (మహత్-మహతీ) |
| ఉత్తమ : | వాఁడను | వారము (మహదమహత్తులు) |
| | దానను (మహతీ-అమహత్) | |

నన్నెచోడుఁడు-మిమ్ముఁ గొల్వఁ గలవాఁడ నవశ్యము 7-1534 అను నొక్కచోట మాత్రము క్రియాజన్య విశేషణముపైఁ దచ్ఛబ్దముతోఁ గూడిన భవిష్యత్కాల క్రియను వాడి యున్నాఁడు.

కలుగున కర్త్యర్థమున లట్టు పరమగునపుడు కల యను రూపము వచ్చుట కుమారసంభవమునఁ బెక్కుచోట్ల కానఁబడును.

తన పుట్టి నింటనె ధనము గలదు 7-15

ఇట్టి వేసవి కలదయ్య 6-138.

పరసేన యెంత గల దంతయు 12-139

పురులుగలఁ డిచ్చునని 8-140. అనుచోట కలఁ డనఁగా గలవాఁ డని యర్థము. వాఁడు నందలి వా లోపించినది.

నన్నయ భారతమున కలఁడు, కలరు అను వానిని సామర్థ్యార్థ ద్యోతకములుగా వాడియున్నాఁడు. అతఁడు వానిని తుమున్నర్థముల కవ్యవహిత పరముగాఁ గాక వ్యస్తముగాఁ గూడ వాడియున్నాఁడు. నన్నె చోడునిలో నవి సామర్థ్యార్థమున నెచ్చటను గనఁబడవు.

రొక్క మీఁగలుగు వాఁడ మనోజుఁడు గూలియాలికిన్ 8-143

అనుచో కలుగు అనునది సామర్థ్యార్థమున వాడఁబడినది.

## ప్రార్థనాద్యర్థకములు :

ప్రార్థనార్థమున ధాతువు చివరఁ జేరు ము హల్లు పరమైన చోట్ల లోపించును.

దానిఁ జెప్పు 4-43; చేడియ గల్గినఁ జూపు తెచ్చెదన్ 4-43.

ము డుజ్జు లు పరము లగునపుడు సంస్కృత ధాతువులకుఁ జేరు ఇంచు లోని చకారము పకార మగుట వైకల్పికము.

తారకు నిర్జించి సురల రక్షించుమని 19-116,

కృత్తికలనం బ్రవర్తింపుఁ డని 10-47; ఉద్యోగింపుము 5-102.

తెలుఁగు ధాతువులకుఁ జేరు ఆగమ చకారమునకు పకారమగును.

మయూరపోతమున్ జేకొని పెంపుమీవు 6-28.

పంపుమాతఁ డధికుఁడె నాకున్ 4-51.

అన్యచకారమునకు వకారమగును.

సర్వేశుఁ గొలువు మబల 6-13.

చెలులువేగ విడువు మొండేని మన్నాన విడువు మొండె. 10-42.

విడుచు ధాతువు నందలి అంతిమ చకారమునకు లోపము వైకల్పికము.

చెలుల విడుమనిన 10-144. విడుమనివేఁడ 10.148.

ఖండబిందువు మీఁది సిద్ధచకారమునకు పకారమగును.

మ్రొక్కనోడక నిప్పటి కింత సైఁపుము.

ద్విత్వ చు వర్ణముతో ముగియు ఇచ్చు, తెచ్చు మున్నగు ధాతువుల చ్చు వర్ణమునకు ముడుజ్జు లు పరములగునపుడు లోపము కల్గును. ము వర్ణమునకు ద్విత్వము వచ్చును.

వికసిత ప్రసవంబులు తెండు మీరు 5-137.

దశుం బట్టి తెమ్మని 2-21.

ఈకానన లక్ష్మి కిమ్మనుఁడు 4-85

మమ్ము రావించిన కార్యం బానతి యిమ్మనిన 7-83

లసత్కన్యకా వ్రజ చూడామణి నిమ్ము శంభునకు 7-131.

చూ, చూవె, చుమ్ము, చువ్వె అనునవి ప్రార్థనార్థమున వాడఁబడినవి. ఇచ్చట చూ అనునది ధాతువై యుండును. దానికి ము చేరఁగా దీర్ఘము హ్రస్వమగుటయు ము ద్విత్వ మగుటయు సంభవించినది.

శివునిఁ గాంచుటది పరపదవి సుమ్ము 12-220

మతి నీశుండు తలంచి వచ్చెనఁట చూ మమ్మంచు 9-74.

ప్రార్థనార్థమున ఎ అనునది చేరఁగా వకారాగమము కలుగుటచే చూవె అను రూపమును ఊ హ్రస్వమైనప్పుడు ద్విత్వ వకారముతో గూడిన చువ్వె అను రూపమును గలిగినవి.

త్రిభువనముల రేవుచున్నవాఁడు సూవె వీఁడు 11-103

ఆక్రమించికొనఁగ నని చువ్వె తప మెత్తికొనియె నగజ 7-51

నీ పోటును జూతము రమ్మా యని 12-20

నూల్కొలుపవే; అభ్యుదయింపవే; పూరింపవే; చొనుపవే; 5-135

మున్నగు ప్రయోగములందు సంప్రార్థనమున నదాదు లనుప్రయుక్తములైనవి.

కొన్ని ధాతువుల ప్రార్థనార్థక రూపము లిట నొసంగఁబడుచున్నవి.

కొను - కొండు - వడిఁబై నెత్తుండు కొండంచు 11-136

వచ్చు - రమ్ము - రమ్ము దయన్ సుభగైకభూషణా 8-154

రండు - రయంబున రండు గ్రమ్మఱఁ 7-84

లేచు - లెమ్ము - మ్రొక్కనోడక లె మ్మిప్పటికి 8-177

లెండు - ఓడక లెండు 4-8

చూచు-చూడుఁడు-ఎవ్వరిపై నలిగెనొ చూడుఁడు 2-54

ఏతెంచు-ఏతెమ్ము-హేతుఁడవుగా నని కేతెమ్ము 10-127

తలఁగు-తలము-గణముఖ్యులు తల తలమని వెడలి 2-55

వ్యతిరేక ప్రార్థనార్థమున ధాతువునకు కుము, కుఁడు అనునవి ఏకవచన బహువచనములందుఁ జేరును. అప్పుడు ధాతువు తుది యుత్వమున కత్వమగును.

వీఁడు సర్వవధ్యుం డెడ సేయకుండు 2-84

తపము సేయ నర్థి సేయకుము 7-40

చిత్తపరితాపము సేయకు మమ్మ మాకు 6-7

ఉభయ ప్రార్థనార్థకమున చుగామమున కత్వమగును. ఈద పూర్వ చువర్ణముతోఁ గలసి తకారమగును.

శీతల క్రియలు సేయుదము 5-17
ప్రణుతించి మెచ్చింపఁబడయుదమంద మే 6-72

చూచుదము-చూతము-చూతంబు

లూట్టు దుజ్జునకు ద్రుతాంతములైన ఎదు, త వర్ణము లగుననియు వాని ద్రుతమచ్చు పరమగు నపుడు మకారమగుననియు చిన్నయసూరి చెప్పియున్నాఁడు. (క్రి. 26-28) కేతన భాషాభూషణమున "దీవెన కెడమయుఁ గాతయుఁ గావుతయును" నగునని సూచించినాఁడు. ముద్రిత భారత ప్రతులలో నాశీశ్శార్థములందు ద్రుతాంతములైన ఎదు, తలే కానవచ్చుచున్నవి. ప్రాఁతప్రతులలో ఎడమ-అను రూపమే కాని ఎదుమని అను రూపము లేదనియు సూరి వ్యాకరణమును బట్టి ఎడమని-ఎదుమనిగా మార్చఁబడినదనియు శ్రీ డా. గిడుగు వేంకటసీతాపతిగారు త్రిలింగరజతోత్సవ సంపుటమునఁ దెల్పియున్నారు.

నన్నెచోడుఁడు ఎడమ అను రూపము వాడినాఁడు. "సదాశివు నెన్మిది మూర్తులుఁ జెల్వారఁగ నిచ్చుచునుండె డమర్థి నహర్నిశముఙ 12-223. మాకభిమతములు ప్రీతాత్ముఁడై యిచ్చుఁగాతన్ 1-1 అనుచో కాతఙ అనునది చేర్పఁబడినది.

ఇచ్చు-ధాతువున కాశీరర్థమున తఙ చేరుచున్నది. అప్పుడిచ్చున కీవు అను రూపమగును.

పరమేశ్వరుఁ డీవుత మా కభీష్టముల్ 1-3.
రవి చారు నిజప్రభ మాకు నీవుతఙ 1-6.
మరుఁ డీవుత మఖిల వశ్య మతి మత్కృతికిఙ. 1-9.
నగజాత..........సుభగత్వ మీవుతఙ, 1-12.

ఈ తవర్ణము తరువాతి ద్రుత మచ్చు పరమగునప్పుడు మకారమైనది. అగుత అనుదానికి కాత అను రూపము కనవచ్చుచున్నది.

అభీష్టదాతగాత 1-12.

కాక అనునది ఆశీరర్థమున అగుఁగాక అనునర్థమున వాడఁబడినది.

భారతి నేఁడాదిగ మత్కృతి నెలయునది గాక దయన్. 1-11.

తుమున్నర్థకమునకు వలయు ధాతురూపములను జేర్చుట వలన విధ్యర్థక క్రియలేర్పడును.

వరముఁ గరుణ నొసఁగవలయు దేవి 1-70

పార్వతి యునికికి వరద యిచ్చగింప వలయును 3-102.

హిమవంతుఁ గృతార్థుం జేయవలయును 7-22

గిల్కాడుకొనిరి గావలయు నేఁడు 5-12. ఇందు కావలయును అనునది కాఁబోలు నను నర్థమున వాడఁబడినది.

తద్ధర్మ క్రియావిశేషణముల పై వాఁడు అది మున్నగు సర్వనామములను జేర్చుటవలనఁ గూడ విధ్యర్థక రూపము లేర్పడును. నన్నెచోడుని కుమార సంభవమున నిట్టి రూపములు లేవు. కాని వావిళ్లవారి ప్రతిలో "తారకు నిర్జించి సురల రక్షించునది" యని (10-116) అను ప్రయోగ మున్నది. రక్షించుమని యని మదరాసు యూనివర్సిటీ వారి ప్రతిలోఁ బాఠాంతర మున్నది.

తుమున్నర్థకములపై వలదు, వలవదు, చనదు, రాదు, కాదు అను వానిని జేర్చుటచే నిషేధార్థక రూపము లేర్పడును.

నా పొంతఁ బోవలవదు 8-143

పరేశు విడుతు ననఁగ వలదు 2-25.

కింకపడం జన దల్లు రి త్తఱన్. 8-137

తలఁపను రాదెల్లచోట 6-74.

నన్నెచోడుఁడు ప్రశ్నార్థమునందు క్రియా పదములపై ఎ, ఏ లు వాడుచుండును. ఇవి పరమగు నపుడు చను మున్నగు నువర్ణాంత ధాతువుల తుది యుకారము లోపించును.

కాడుపటిచి నీ కిట్లు పోఁజన్నె (5-65) చనును + ఎ = చనునె ; చన్నె

ఎట్టి వారికిఁ బ్రియనిరాకరులఁ గాంచి యొడలు గాలకున్నె 2-45

ఉండునకు ఉను అనునది పూర్వరూపము; ఉనును + ఎ = ఉన్నె.

ప్రశ్న, సందేహ, సంభావనార్థములందు ధాతువునకు ఒ, ఓ లు చేరుచుండును. ఇవి చేరినపుడు ప్రశ్నార్థకై కారము చేరినప్పుడు వలెనే ఉండునకు ఉన్నో అను రూపమేర్పడును.

ఎంతటి మెఱుం గడరి యున్నొ 7 .7

కా అనునది కుమార సంభవమునఁ గొన్నిచోట్ల ఇత్యర్థమున వాడఁబడినది.

కృతియ కా నిశ్చయించి. (1-47)

వేదండంబ కాఁ జూచి 1-89

అగజ కల నిక్కువంబ కా భావించి 5-152

ఈ యర్థమున నిది యేవార్థకమైన అ తరువాతనే కానవచ్చుచున్నది. 'ఇతరజన సాధారణుండు కాఁడు గాఁదలంచి' (12-41) అనుచోనది క్రియా పదమ్మపై కనఁబడుచున్నది.

## వ్యతిరేకార్థక క్రియలు :

వ్యతిరేకార్థ క్రియారూపములు సాధారణముగా తద్ధర్మ మందుండును. ఈ యర్థమున ధాతువునకు మొదట 'అ' అను ప్రత్యయమును పిమ్మట నీ క్రింది ప్రత్యయములును చేరుచుండును.

| | | |
|---|---|---|
| ప్రథమ | డు (మహత్) | రు (మహన్మహతీ) |
| | దు (మహతీ-అమహత్) | వు (అమహత్) |
| మధ్యమ | వు | రు |
| ఉత్తమ | ను | ము |

వ్యతిరేకార్థకమైన 'అ' పరమగు నపుడు ఇంచులోని చకారమును ప్రేరణార్థకముల చివరనుండు ఇంచు, చు లందలి చకారమును పకారము గను, చువర్ణాంత ధాతువులందలి తుదిచకారము వకారముగను మాఱును.

కోమలి మరుప్రసవాస్త్ర హతిం జలింపదే 5-133
ఉక్కడింపక పైనెత్తి వత్తుము 10-133
వారలపైఁ బంపనినాఁడు 4-51
మోక్షమార్గంబు విడువక 6-65
మొలకయు మొలువ దీ చెలువ తపః ఫలసిద్ధివలన 7-19
వలవదు తల్లి 6.7; అలఁదుర వలవదె 8-161

బిందువు మీది చువర్ణము పకార మగును.

తలఁప రసంఖ్యార్థ ధ్వజములు గట్టినవారు 7-118

వ్యతిరేక తద్ధర్మ క్రియాజన్య విశేషణములపై సర్వనామములను వాడుటచే నేర్పడు వ్యతిరేక క్రియలు కుమార సంభమునఁ గానరాలేదు. వ్యతిరేకక్రియ కాలత్రయబోధకం బగును.

సురాంగనా స్ఫురదురు నిత్యవిభ్రమము సూడరు వీరరసప్రమత్తులై 11-190
కామినులమెచ్చ రప్సరాంగనలు పేర్మి 7-122

వ్యతిరేక క్రియలపైఁ గొన్నిచోట్ల అగు ధాతురూపము లను ప్రయుక్తము లగును.

మృడుఁడు రతు వెట్టరాఁడయ్యె 10-191
ఒడలఁబాసి చనదయ్యె నగ్గడిజీవమింక 5-82
వచ్చు రాఁడవుఁగాక 6-17
వరమేఱు రావింపవైతి నీవు 2-19

నన్నయ వ్యతిరేకక్రియలపై లాడర్థకమగు నగు ధాతురూపములు కూడ వాడియుండెను. కుమారసంభవమున నొక్కచోఁ దప్ప మిగిలిన యన్నిచోట్ల లిడర్థకమైన యగు ధాతురూపమే వాడఁబడినది. వ్యతిరేక క్త్వార్థకముపై ఉండు ధాతురూపములు చేరుటచేఁ గూడ వ్యతిరేకక్రియ లేర్పడును.

మందలుగొని పాయకుండు 7-92

తగియెఱుంగక యుండు నానగతనూజ 5-110

ఉఱు = (లక్ష్యము చేయు) ధాతువు వ్యతిరేకక్త్వార్థకరూప మొక్కటే (ఉఱక) యితర గ్రంథములందుఁ గనఁబడును. నన్నెచోడుఁడు కుమారసంభవమున దాని యితర రూపములుకూడ వాడినాఁడు. ఇతఁడైనను అన్నిటిని వ్యతిరేకార్థమందే వాడినాఁడు.

పశుపతి నుఱక 2-15 ; రుద్రునకుఱక 4-67 ;

నీలకంధరునుఱకెగ్గులాడి 7-29

ధనపతి నుఱరు పేర్మి నప్పురివైశ్యుల్ 7-117

హరులోచనాగ్ని నుఱఁడు 10-162

## అసమాపక క్రియలు

నన్నెచోడుని కుమారసంభవ మందలి యసమాపక క్రియలకును ఇప్పుడు మనము వాడు వానికిని భేదమంతగాఁ గానిపింపదు. కొన్ని విశేషములు మాత్రమే యిచ్చటఁ జెప్పఁబడును.

ధాతువునకు ఉ, ఎడు, ఎడి అను ప్రత్యయములు చేర్చినచో తద్ధర్మ క్రియాజన్యవిశేషణము లేర్పడును. ఉదంతములైన అను, మను మున్నగు వాని తద్ధర్మక్రియాజన్య విశేషణముల తుదియుత్వమున కొక్కొక్కప్పుడు లోపము కలుగుచుండును. లుప్తశేషములగు అన్, మన్ అనునవి ద్రుత ప్రకృతికములు కావు. ఏలయన వాని తరువాత వచ్చు పరుషములకు సరళాదేశము కలుగదు.

తనుఁ దాల్పనోప దన్గతి; 3.32
నడతుమన్నా రెవ్వరైనన్ 4-41
కులదైమన్ మన్నన లేదేని 4.61
ప్రియునానన మన్వగన్ 9-89

అలకలన్ తరుణుల నార్పుచుఁ దారాడి 8-179. అనుచో తకుదా దేశము రాలేదు. నన్నయ భారతమునఁ గూడ అన్తైఅంగు; అన్నురంబు; అన్నూఁతురు అను సరళాదేశము రాని రూపములే కనఁబడుచున్నవి. లుప్త శేషములైన అన్, మన్ అనువాని కచ్చుపరమగుచోఁ దుది నకారమునకుఁ గొన్నిచోట్ల ద్విత్వము కనఁబడుచున్నది.

అజశిరోదళనుఁ డన్నదరు లేదేనియు 4-61
ఎమ్ములుదొడవు లన్నింతియ కాదు 7-88
కాముఁడన్నటికుఁ డోజంగూడ నాడింపఁగా 8-180
విడువు మొండేని మన్నాళ విడువు మొండె 10-142 మన్ + ఆశ = మన్నాశ.

అను + అదరు = అనునదరు; మను + ఆశ = మనునాశ అను రూపములు Haplology చే అన్నదరు, మన్నాశ అనునట్లుగా మాఱెనని చెప్ప వచ్చును. అన్నదరు మున్నగువానిని అన్న + అదరు అను రీతిగాఁగూడఁ విడఁదీయ వచ్చును.

తుమున్నర్థక రూపములపై స్వార్థమునందే కొన్నిచోట్ల అగు ధాతు తుమున్నర్థక రూపములైన కాన్, కన్ అనునవి చేరుచున్నవి.

కర మొప్పఁగఁ దాల్చి 1-107; వడిఁ గూలఁగఁ ద్రోచి 2.56
నదుల్ కుణపాద్రులు ముంచి పాఱఁగాఁ 12.92
తన్ను మెఱుంగు సముల్లసిల్లఁగాన్ 9-112

తుమున్నర్థక రూపములు పెక్కుచోట్ల భావార్థము నొసంగుచు విశేష్యములవలె వాడఁబడుచున్నవి.

తలఁప నలఁతి మహిసుకవులకున్ 1-28 తలఁపన్ = తలఁచుట.
చనునే పొగడన్ 1-122 పొగడన్ = పొగడుట.
మఱి యెన్నఁడు నేర్చెను వెక్కిరింపఁగాన్ 10-145 వెక్కిరించుట

చేదర్థక, తుమున్నర్థకరూపములు కొన్నిచోట్ల నానంతర్యమును సూచించుచున్నవి.

గణనాథుం డుర్వి జన్మించినన్ 1-109
ఒప్పె గౌరి నవయౌవన సంగమలీల డాయఁగాన్ 2-40

ఏని అను నవ్యయముతోఁగూడి క్రియాపదములు చేదర్థద్యోతకము లగుచున్నవి.

మమ్ము విడిచెదేని 6-30; మార్కొనియెనేని సహింతునె 10-139.

తద్ధర్మక్రియాజన్య విశేషణము 'నాఁడు' తోఁగూడి చేదర్థకమగుచున్నది. వారలపైఁ బంపనినాఁడా రిపుపై 4-51 పంపనిచో నని యర్థము.

నెఱసున్న మీఁది ఆగమచకారము దుక్కుపరమగునపుడు పకారము విభాష నగునని చిన్నయసూరి. దుక్కుపరమైనపుడే కాక శత్రర్థక చువర్ణకము పరమగునపుడు కూడ కుమార సంభవమున నీ పాదేశము కనఁబడుచున్నది.

దుష్కవి హృత్సరోజవనముల్ భజింపుచుఁ 1.40; మునిముఖ్యుల దర్శింపుచుం జనిచని 6.78; దరములు ముంపుచుఁ 6.106; నిజజనకు నూరుపీఠం బలంకరింపుచున్న 7-139; మంత్రతంత్రము లెడఁ నవరింపుచునుండు వారునై 11.208; విభవుండై యుండెఁ జింతింపుచున్ 12-165.

ధాతువునకు భావార్థమున టవర్ణకము చేరును. కుమారసంభవమున టవర్ణకమే కాక డువర్ణకము కూడ భావార్థమున వాడఁబడియున్నది.

ఎడపని రాగద్వేషములఁ దపము సెడు డరుదే 5-55 చెడుట
మధు సంగతి జనులు రాగమయులగు డరుచే 4.110 అగుట

అగుడుకు కావుడు అను రూపముకూడ నున్నది.

కావుడిదేమి చోద్యమో 6.162

## ఇతర క్రియా విశేషములు

ఇప్పుడు యువర్ణాంతములుగా నున్న త్రోయు, మెఱయు, మోయు మున్నగు ధాతువులు కుమారసంభవమున చువర్ణాంతములుగాఁ గానఁబడు చున్నవి.

తునియలు మెఱుచుచు దివి కెగయఁ దొడఁగె 11-172
హరిఁ ద్రోచికొనిపోయి 1-23; త్రోచిరి కరిఘట లాజిని 11-120
తరులతాతతి వేళులతోన కూలఁగా నురువడిఁ ద్రోచుచున్ 6-106

త్రోచునకు త్రోపించు అను ప్రేరణార్థక రూపము కనఁబడు చున్నది.

అల్కనీరఁ ద్రోపించునట్లు 7-96
ధూర్జటి నీళ్ళున్ మోపించె 4-25. మోచు ప్రేరణార్థక రూపము
విష్ణుఁబనులఁ గాపించెను 4.25 కాచు ప్రేరణరూపము
గుల్మాదు లేచి నయంబునఁ బూచి కాచి 7-17 అనుచో కాచునకు (కాయ కాచు) అని యర్థము.

నన్నయ భారతమున వలెనే కుమార సంభవమునను మెఱయు, కురియు, ఇఱుకు మున్నగు ధాతువు లంతర్భావిత ప్రేరణములుగా వాడఁబడినవి.

కేలును గేలును నిఱికి కొనుచు 2.71; తమ తమ విభవంబులు మెఱసి 2.9
అమరసతులు నిర్మల జలధారలు గురిసి రోలి 10-108.

మెచ్చు ధాతువునకు కుమార సంభవమున మెచ్చించు అను ప్రేరణ రూప మొక్కచే కనవచ్చు చున్నది.

హరు మెచ్చించెన్ 1-21

విన్యాసములు దీర్చి విమలాత్మ దీపంబు ప్రణవ సంపుటముగాఁ బ్రజ్వలించి 3.93. ఇందు ప్రజ్వలించి అనునది ప్రేరణార్థమున వాడఁబడినది.

వేదవిహిత విప్రుల నుఱిచె 4-11

ఉఱిచె ననఁగా ఖండించెనని యర్థము. ఇది ఉఱియు ధాతు ప్రేరణ రూపము. పుణ్యకర్మ ముఱిచె అనుచో ఉఱిచె ననఁగా ధ్వంసము చేసెనని భావము.

బిగియు ధాతువునకు బిగుచు అనునది ప్రేరణ రూపము. బిగించు అనునది కుమార సంభవమున లేదు.

అహిబంధంబు వఱల బిగిచి 3-91

పరిమాఱుచు; పరిమార్చు అనఁగా చంపు; ఖండించు అని అర్థము. ఇది పరిమారు ధాతువు యొక్క ప్రేరణ రూపము. దీనిని నన్నెచోడుఁడు వాడినాఁడు.

అష్ట దిక్పాలురన్ బరిమారన్ వధియింతుమో 2-54

నిండునకు నించు, నింపు అనియు, ఉండునకు ఉంచు అనియు ప్రేరణ రూపములు. నన్నెచోడుఁడు నినుపు, ఉనుచు అను రూపములను వాడినాఁడు.

కుసుమాయుధంబులు నినిపి తెచ్చి 4-83

ఇంద్రుఁ జేసన్నునిచె 7-155

కట్టు, తొడు, పూయు, కుడుచు, మున్నగు ధాతువులు నన్నయ భారతమున నంతర్భావిత కర్మములై వాడఁబడు చుండును. వానికి వేఱుగాఁ గర్మపదము లుండవు. నన్నెచోడుఁ డట్లుగాక వానిని గర్మల తోడనే వాడియున్నాఁడు. తొడు ధాతువునకు తొడుపు అనునది ప్రేరణ రూపము.

మణి భూషణములు తొడిపి 9-24

కుమార సంభవమున నించు గ్వాక్రాదులు పరమగునపుడును ఎఱుఁగు, మగుడు మన్నగు ధాతువుల మధ్య మొకార మికారముగా మాఱక యట్లే నిల్చియున్నది.

ప్రియవయస్యలచే నెఱుంగించుచు 8-146;
భేదింప నోపక మగుడె 10-64

తపమెత్తికొనియె నగజ 7-21 అనుచో నెత్తికొను ధాతువు గ్రహించు, అవలంబించు అను నర్థమున వాడఁబడినది.

తుమున్నర్థకములకు పడు ధాతు వనుప్రయుక్తము చేయఁగా నేర్పడు కర్మణ్యర్థక రూపములు కుమార సంభవమునఁ గొలఁదిగా నున్నవి. నన్నయ భారతమునఁ గూడ నివి యున్నవి. తరువాతి కవులలో వీని సంఖ్య క్రమముగాఁ దగ్గినది.

అలఁదురవలదె మెలుఁత మెట్టఁబడిన మీనువోలె 8-162
వానఁ బురులు వొదియఁబడియున్న పురినమ్మిఁ బోలియుండె 9-67

ఇట ధాతువు పొదియు. ఇది పొదువు ధాతువు వంటిదే కావల యును. పొదువఁబడి యున్న అని యర్థము.

పతులచేతం బరిభవింపఁ బడితిమి 10-47

కర్మణ్యర్థమునఁ గాక స్వార్థమున నే పడు ధాతువను ప్రయుక్తమైన ధాతువులు కొన్ని యున్నవి.

మొగులెఱఁగి పేరఁబడిన విధమునన్ 1-88
పేరఁబడు ఘంటలకోయన 10-72

పేరఁబడు అనఁగా దొంతులుగాఁ బడు - అని యర్థము.

వలు లల్లన డిగ్గఁబడం దొడంగె 3-24
హాయ గజభట తతి సాల్వడి, పడి, ప్రొగ్గఁబడి, మిట్టిపడ రథసమునన్ 10-152

తుమున్నర్థక రూపములపై నుప క్రియలుగా వాడఁబడు వలయు మున్నగు ధాతువులు నన్నయ భారతమునఁ బెక్కుచోట్ల వ్యస్తముగాఁ గూడఁ వాడఁబడినవి. నిజమున కట్టియెడ నాతుమున్నర్థకములే భావార్థ

కములై వలయు ధాతువునకుఁ గర్త లగునని భావింపవలయును. కుమార సంభవమునఁ గూడ అరుగవలయును. సహింపవలయును, నిలుపవలవదే మున్నగు క్రియలు పెక్కు వాడఁబడినవి. వీనిలో నన్నింట వలచు ధాతువు తుమున్నర్థకమున కవ్యవహితపరముగానే వాడఁబడి యున్నది. వలవదు అను వ్యతిరేక రూపము రాదు, తగదు అను నిషేధార్థమున వాడఁబడి యున్నది. పోవలదు - పోరాదు అని భావము.

విగుర్వించు ధాతువును నన్నెచోడుఁడు విజృంభించు అను నర్థమున వాడినాఁడు. (తలతలమని వెడలి విగుర్వించి 2-55) శబ్ద రత్నాకరమున దీనికి విఱుచు + విఱుచు = చక్కఁగా విఱుచు నను నర్థ మొసంగఁబడినది. నన్నయ "ఈ పర్వత వివరము దెర్చి విగుర్వింపుము 7-273" అనుచోట సంస్కృతము నందలి ఉద్యమనార్థకమైన గుర్వీధాతువును వి ఉపసర్గ పూర్వకముగా నుపయోగించినట్లు కనఁబడు చున్నది.

దక్షునిఁ గాన నెమ్మిలోన్ 1-126 కానన్ = చూడన్

నన్నెచోడుఁడు తమిళ కన్నడ ధాతువులనే కాక క్రొత్త తెలుఁగు ధాతువుల రూపములను గూడఁ బెక్కింటిని వాడియున్నాఁడు.

గెత్తుచును (2-101) గంతుచు; వెలడక (3-66) వెలువడక; కమలించి (5-135) కమలు నట్లు చేసి; నల్లపటిచి; అభ్యుదయింపవే (5-135) పెంపొందునట్లు చేయువే; ఉన్నతిల్లె (7-57) అతిశయించెను; పెల్తురు (7-123) అభినవించె 8-38 క్రొత్తలగు నట్లభినయించెను; గర్జు (12-169) గర్జించు - ఇట్టి వింకను బెక్కు గలవు. అతఁడు విశేష్యముల కించు చేర్చి పెక్కు క్రొత్త క్రియలను రూపొందించుచుండును. ఉదా. ఎంగిలించు; కావడించు; ఎల్లిదించు; విలాపించు మొద. ప్రేమించు అను నర్థమున నతఁడు కల్చు ధాతువును బెక్కు పర్యాయములు వాడి యున్నాఁడు. వేఁడిన ఫల మీయఁ జాల రరి డీకొని తాఁకిన నిల్వఁ

జాలరుఁ (11-47) అనుచో కూడ అను నర్థమున క్రియచివర సముచ్చయము వాడఁబడినది.

దేవాంగనాగాన ముత్సవలీలన్ వినిచెన్, నిధుల్ తెలచె 3-30

అనుచో వినిచె, తెలచె అను క్రియలు వినఁబడె; తెలవఁబడె అను నర్థముల వాఁడబడినవి.

## అవ్యయములు

కొన్ని విశేషణములకును, విశేష్యములకును అగు ధాతు తుమున్నర్థకరూపములైన కన్, కాన్ అనువానిని జేర్చుటచే నవ్యయత్వము కలుగుచున్నది.

నుసుపుగఁ జందనం బలఁది 8.59
మహాసురముగఁ బోరిరాసురాసుర వీరుల్ 12-168

అగు ధాతుతుమున్నర్థకరూపములు లేకుండఁ గూడ నన్నెచోడుఁడు కొన్ని విశేషణముల నవ్యయములుగా వాఁడినాఁడు.

హరుఁడు వచ్చె రజతగిరికుమారాన్వితము గ్రొక్కారులీల 9-141
సప్తర్షుల ధర్మపత్ను లరుంధతీ సహితంబు నిరంబరులై 10-31
హరిపరమేష్ఠి పురందర సురనరఫణి సహిత మగజసుతుఁడు 12-211

అవ్యయముల తరువాత నగుధాతుతుమున్నర్థకములకు బదులు నన్నెచోడుఁడు కొన్నిచోట్ల నవధారణార్థకమైన అ వాడుచుండును.

నిర్నిమిత్తంబ గర్భంబులయ్యె 10-39 నిర్నిమిత్తంబుగా నని యర్థము
తరుగుల్మాదుల మఱుపునఁ దరతరమ చలించి 5-14

తరతరమనునది అవధారణార్థకమైన అ లేకుండఁ గూడ పెక్కుసార్లు వాడఁబడినది.

తరతర మత్య రుణరుచి తెలుఁగడరు 8-92
తరతర మంజికఁ దఱకఁగ 9-148

కొన్ని విశేషణముల తరువాత కన్, కాన్ అనువానికి బదులు న అను సప్తమీవిభక్తి ప్రత్యయము కనఁబడుచున్నది.

మనసిజుం బడయ నుద్యుక్తులై భక్తిపూర్వకంబున 9-37
దుర్భరమున వహ్నిపై కుటికి పట్టుడు 12-57

పోలె అను నుపమావాచకము ప్రథమావిభక్తిమీఁదను, సముచ్చయములమీఁదను, అవధారణార్థకముల మీఁదను వాడఁబడినది. కుమార సంభవమున మాడ్కివోలె ; తెఱఁగపోలె; పగిదివోలె; భంగివోలె; అట్లువోలె; రమణవోలె; వడువవోలె; విధమవోలె; అని యుపమావాచక ద్వితయము పెక్కుచోట్లఁ గనఁబడుచున్నది. నన్నయ భారతమునఁ గూడ నిట్టివి కలవు కాని యవి రెండు మూఁడుకంటె నెక్కువలేవు.

నన్నెచోడుఁడు అట, అట్టె, అటె అనునవి మూఁడును వాడెను. అట కుమార సంభవమున నిర్బంధుకముగా నున్నది.

అతనిఁగోరి తపంబు సేసెదట 7-38; 7-60; 9-74
కావ్యము దివ్య కథం గుమార సంభవమటె 1-57
జంగమ మల్లికార్జునుం డవిచలితార్థ యోగధరుఁడట్టె 1-57

కాక అను నవ్యయ మాశీరర్థమునఁ గ్రియల తరువాత వాడఁబడును.
మత్కృతికి నెలయునదిగాక దయన్ 1-11 (అగుఁగాక)

కాక అనునది కాని, తప్ప అను నర్థములందు కూడ వాడఁబడినది.

నాకుఁగాకొరునకు నిట్లు సేకురునె 1-50 (తప్ప)
నాయిదోర్పనేర్పుఁ గాకది యేమి నేర్పనేర్పు 1-29 (కాని)
రోహణాచలమను రూఢిగాకందింత 3-3 (అంతేకాని)

కాక అనునవ్యయము ఏమితోఁగూడి కాఁబోలు అను నర్థము నిచ్చును.

వియోగతాప మనఁగా నిల్లేర్పుఁ గాకేమి 5-113

కడు కుమార సంభవమున విశేషణముగను అవ్యయముగను గూడ వాడఁబడినది.

కడుసెమ్మిన్ (3-56) కడుభీతిఁ బాఱిపోయెనో (5-61) (విశేషణము)
దుర్మతినై కడు విభ్రమించి; (2-36) కడుఁగంది (5-172) కడుఁదఱుచు గాఁనెగసెన్ (9-95)

తద్ద అను నవ్యయము కుమారసంభవమునఁ గళగను ద్రుతప్రకృతికముగను గూడ నున్నది.

పాలుపాఱితద్దయడరె 9-32; తద్దఁ దెంపునన్ 10-133

కళయగుటయే సమంజసము. ఇది సముచ్చయముతోఁగూడి పెక్కుచోట్ల వాడఁబడినది.

తద్దయుఁ బేర్మి వెలుంగుచున్నవారు 5-103; తద్దయుం జెలువుగ 11-13

ఎక్కటి వీరుఁ డనుచో ఎక్కటి విశేషణము. ఇది ద్రుతాంతమై అవ్యయముగాఁ గూడ వాడఁబడినది.

దనుజారి నెక్కటిఁ దలపడి 11-101

కుమారసంభవమున ఎక్కట అను నవ్యయము కూడఁ గనఁబడుచున్నది.

భూభార మెక్కటఁ దాల్చి పరఁగువాఁడు 7-129 అసహాయముగా నని యర్థము.

నన్నెచోడుఁడు లగ్గ అను నవ్యయమును ద్రుతాంతముగా వాడినాఁడు. దీనికి మిక్కిలి యను నర్థము చెప్పవచ్చును.

లగ్గనోసి 2-22; నేఁడు లగ్గఁబావనమై 4-61

కుమార సంభవమున ఒకో, అకో అను రెండవ్యయములును సందేహ సూచకములుగా వాడఁబడినవి.

ఎగసెనొకోయన 1-118; ఘంటలకోయన 10-72

కదే యనునది కదా యను నర్థమున వాడఁబడినది.

లోఁబడరుగదే 4-9.

ఒండొండ అను నవ్యయము క్రమక్రమముగా అను నర్థమున వాడఁబడినది. ఇది కొన్నిచోట్ల ద్రుతాంతముగా నున్నది.

నన్నెచోడుఁడు కనుకని, కన్కని అను రెండు రూపములను ద్రుతాంతములుగా వాడినాఁడు.

ఎడతెగకుండఁగా నను నర్థమునఁ బుంఖానుపుంఖముగా అను సమాసమును పలువురు వాడుచుందురు. నన్నెచోడుఁ డా యర్థముననే 'పుంఖా పుంఖముగా' అని వాడియున్నాఁడు.

మానక పుంఖాపుంఖముగానేసె నపార ఘోరఖరవరశరముల్ 12-152

ఒండు+ఏన్ అనువాని పరిణామ రూపమైన ఒండె అనునది నన్నయ వలెనే నన్నెచోడుఁడును బాఢికార్థమున వాడియున్నాఁడు.

విడుపు మొండేని మన్నాన విడువు మొండె 10-142

కుమార సంభవమున ఏని, ఏనియు అను రూపములు వివిధార్థముల వాడఁబడినవి.

వలనుగలదేనిరూపేల 8-166 (చేదర్థము)

అజశిరోదళనుఁ డన్నదరు లేదేనియు 4-61 (అయినప్పటికిని)

మున్నెందేని డాఁగిన 10-48 (ఐనను)

ఏని యను దానికి నేని యను రూపము కూడ గలదు.

మనోజ నేనియుం జూపవు నిన్ను 5-77

తడియారదు నేనియు నంగజన్మ 5-72

నెలకన్నెలుంగవునేని ముందర 6-13

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA D.P.R.I. Acc. No. 11505

పై యుదాహరణములలోఁ దుది రెండింట సముచ్చయ మున్న దనుకొని పని అని విడఁదీయ వచ్చును. మొదటి దానిలో నట్లు విడఁదీయుటకు వీలులేదు.

కొన్ని క్రియాజన్య విశేషణములకు నాఁడు చేర్చినచో చేదర్థక మేర్పడును.

వారలపైఁ బంపనినాఁడు 4-51

పెఱనాఁడమ్మరుశరంబు భేదించుహారున్ 5-39; పెఱనాఁడు = అట్లుకానిచో

నన్నెచోడుఁడు సంస్కృతమందలి సద్యః అను అవ్యయమును వ్యస్తముగా సద్యము - సద్యంబు అని వాడినాఁడు.

సద్యమిష్టఫలదు జంగమ మలికార్జునుని గొలుపు 1-12

మద్యరసంబులు సద్యంబ సిద్ధరసంబులుం బోలె 9-132

## కృత్తద్ధితాంతములు

నన్నెచోడుఁడు వాడిన కొన్ని ముఖ్యములైన కృత్తద్ధితాంత రూపము లిట నొసంగఁబడు చున్నవి.

చెప్పు - చెప్పు - నా చెప్పుసేయు (7-40) నేర్పు సెప్పుసేయునే (5-79)

మెచ్చు - మెచ్చు - మెచ్చువడయు (9-42)

కొలుచు - కొలుపు - జంగమ మల్లికార్జునుని కొలువు 1-12

గెలుచు – గెల్పు - పోరగెల్పున్ 1-68

గెల్వు - హరుగెల్వరుదు 3-58

ఒలుచు - ఒల్వు - చిరముగ నొల్వువడ్డ 4-76

నిల్పు - నిల్పు - దిశాపతి సంహతికెద్దినిల్పు 10-60

కలుచు - కల్పు - పడఁతులకల్పు 5-74

నెగడు - నెగడ్త - కులభామినులై నెగడ్తకుం జని 1-111

కొండాడు-కొండాటంబు-కొండాటంబుగదాన సంపదకు 1-86

## తద్ధితాంతములు

మతుబర్థము.

జాల + అరి = జాలరి; జాలరివలఁదగిలివచ్చు ఝషములపోలెన్ 8-131

ప్రేలుడు + అరి = ప్రేలరి 6-45

పూన్కి + కా = పూన్కికాఁడు; ఆతఁడొక యేలినవాఁడని

పూన్కికాఁడవై 4-62

బీరము + కా = బీరగాఁడు; వెడతాపసి నాకడ బీరగాఁడుగా 7.33

ఇట కకారమునకు గా దేశము.

లంజ + కా = లంజకాఁడు; అని లంజకాని రీతినూల్కొల్పుచుండిరి 8-144

ఏకాదశాశ్వాసమునందలి 40 వ సీసమున విలుకాని; సవడికాని; ఈఁటెకాని; చురియకాని; ఏనికకాని; గుంటుకాని; అను ప్రయోగము లున్నవి.

కాఁడు అను దానికి బహువచన రూపము కాలు.

ఏసిరి కైపున నీఁటెకా అనిన్ 11-151 బాడతికార బుజ్జగించుచు 8-136

గెడ + కత్తియ = గెడకత్తియ; అడుగెడకత్తియగాఁ గయిసేసిరి 9-108

ధైర్యవంతుఁడై యున్న సొబగుఁ డెవ్వండొ జగతి 7-15

అను వాక్యమున సొబగుఁ డను పదమున్నది. దీని కందగాఁడని యర్థము. సొబగు + ఉ + ఁడు అని మతుబర్థమున ఉ వచ్చినదని చెప్ప వచ్చును. శబ్దరత్నాకరమున ఈ పదమున్నది.

స్వార్థము.

చెలి + కత్తె + చెలికత్తె; నెచ్చెలికత్తెకుఁ జెప్పె సమ్మతిన్ 5-131

మొండి + ఈ = మొండీఁడు; తన కొలఁది వేడ్కలెఱుఁగఁడు

మొండీఁడు 7-49

త్వార్థము.

ప్రేఁక + తనము = ప్రేఁకఁదనము; విస్తారమున ప్రేఁకఁదనమునందు 3-5
జలధి + తనము = జలధితనము; జలధితనములెందుఁ గలచితీవు 6-16
వలవంతతనము 6-21; ప్రేలరితనము 6-45

చక్క + న = చక్కన; ఒయ్య + న = ఒయ్యన; మొదలగు వానిలో త్వార్థమున న అను ప్రత్యయము కనవచ్చుచున్నది.

అభావార్థము.

పరువు + ఇఁడి = పరువిఁడి; పరమేష్ఠినీకంఠుఁ బరువిఁడియే 2-29

మానార్థము.

మాన + ఎఁడు = మానెఁడు; కందువుమానెఁడై 8-135

దఘ్నార్థము.

ముక్కు + బంటి = ముక్కన బంటిగ; మురహార పద్మజాదులకు ముక్కన బంటిగఁబోరు 12.187; ఇట న ఆగమముగా వచ్చినది.

ప్రేలుగొండ్లు (9-49) పోటుగొంగ (4-71)
చేట్లపురులో 7-38

అను పదము లందలి గొండి; గొంగ; పురి అను వానిని తాచ్ఛీల్యార్థమున వాడఁబడిన తద్ధిత ప్రత్యయములుగా భావింపవచ్చును.

## విశేషణములు

ఆంధ్ర సంస్కృతములందు విశేషణముల ప్రయోగమున నించుక భేద మున్నది. ఆంధ్రమున విశేషణములు సాధారణముగా విశేష్యములకు ముందే వాడఁబడు చుండును. సంస్కృతమున నట్లుగాక యవి విశేష్యము లకు ముందును వెనుకను గూడ యథేష్టముగా వాడఁబడు చుండును.

అర్థము చెప్పుకొను నప్పుడు అన్వయక్రమము ననుసరించి విశేషణముల నన్నిటి నొక్కచోఁ జేర్చి వాని తరువాత విశేష్యములను గూర్చుకొన వలయును. నన్నెచోడుఁడు సాధారణముగా విశేషణములను విశేష్యములకు ముందే వాడుచుండును - కాని యెడనెడ సంస్కృతానుసరణము కూడఁ గానఁబడు చున్నది.

ఘనబృందానేక దేశాగత పథికజనౌఘ ప్రపాపాంగు........కల్లోల మాలా చలిత నిజతట ద్రుమజరాజీ విలాసున్ గనియెన్ దక్షుండు రత్నాకరు నిఖిల మహీకామినీ మేఖలాభున్ 1-115

పెక్కు విశేషణము లున్నపుడు చివరి విశేషణముల తరువాత ఐ, అయి అనుక్తార్థక రూపము వాడఁబడినవి.

కమలాభిశోభితము, హారిరమణీయము, విద్రుమాభిరామము, శుకరమ్యముసై, గగనాభ్రులతోసమమై, వనమధ్య జలజ షండం బొప్పెన్.10-19.

భవత్యర్థకము (అగు) సన్నిహిత విశేషణమునకును దానిముందు విశేషణముల కయి పదమును గనఁబడుచున్నవి.

అంత నఖిలభువనాధీశ్వరాకీర్ణంబై కనక రౌప్యాది సమస్తవస్తు సంపూర్ణంబై యతిరమణీయం బగు నిజపురోత్సవంబుఁగని 2-9

భవత్యర్థకముకాని అయి పదముకాని లేకుండఁగనే కొన్నిచోట్ల కేవల విశేషణములు వాడఁబడినవి.

స్థూలసమున్నతాంగులు చతుర్భుజ ఫాలతలాత్త శూలకా
పాలకఠోర కార్ముక కృపాణధరుల్ ప్రమథాధినాథు లా
భీల పరాక్రముల్ నిఖిల భీకరమూర్తులు వచ్చిరోలి....2-62.

ఐన అనుటకు బదులు కొన్నిచోట్ల 'నాఁజను' అను పదములు వాడఁ బడినవి.

అది నరపాలమౌళి...... డగువాఁడు పాకనా డిరువదియొక్క వేయిటిక దీశుఁడు నాఁదగు చోడబల్లికిన్ 1-53.

వ్యస్తమైనప్పుడు సర్వపర్యాయమైన యెల్ల శబ్ద మెప్పుడును విశేష్యములకుఁ దరువాతనే వాడఁ బడినది. అప్పుడు విశేష్యములకే ద్వితీయాది విభక్తులు గోచరించును.

జలనిధి తమకెల్లఁ జాలదు త్రావ 10-22
కాలుఁడాదిగ దేవసంఘంబు నెల్ల 12-99

మహద్విశేషణమైన ఎల్లకుఁ బెక్కుచోట్ల నమహత్కార్యము కనఁబట్టు చున్నది.

రాక్షసులనెల్ల ద్రిమ్మంగ 12-111 కడఁగి ప్రియవయస్యలెల్ల 5-139

అన్ని, కొన్ని యను సర్వనామములకుఁ బ్రథమా విభక్తియు వానికి ముందు వాడఁబడు విశేష్యములకే ద్వితీయాది విభక్తులును గొన్ని చోట్లఁ గనఁబడు చున్నవి.

లాలితాశోక పల్లవముల నొకకొన్ని గమనీయమగు గుర్వకములు వెట్టి5-23
వాని నన్నియు మగువ వరుసఁ బతికి మగుడఁజూపె 9-152

కొన్ని ధాతుజ విశేషణము లవయవ విశేష్య పూర్వకములై యవయవితో సమసించును.

పురులు వొదియఁబడియున్న పురినమ్మిఁబోలియుండె 9-67

ద్వితీయాంత విధేయ విశేషణమునకుఁ గొన్ని యెడలఁ బ్రథమ చూపట్టు చున్నది.

ఆత్మవిత్తము సత్తమున్........కని భూరిప్రీతిం బ్రణమిల్లి గురుస్థానంబుగా స్వీకరించి 6-81.

భారతిఁ దమమోము పసిఁడిమాడువులోన నిలువేల్పుగా నిల్పఁ దలఁచువారు 12-225

నన్నెచోడుఁడు కొన్ని విశేషణములను విశేష్యములుగా వాడినాఁడు.

శైత్యమున కింత విదాహకరంబు గల్గనే 5-168
సురలకు దీనన యజరామర మయ్యెంగాక 9-131

ఆత్మార్థమైన తా నభిహితమై నపుడు విశేషణమును బహువచనము నందుంచిన రూపములు కూడ కుమార సంభవమున నున్నవి.

గౌరియుఁ దాను నొండొరులకంటె మనోభవకేళిలోలురై 9-153

కుమార సంభవమున విశేషణ విశేష్యముల లింగవచనములందు కొంత స్వాతంత్ర్యము కనవచ్చుచున్నది.

రోచులు గప్పి యొప్పె........అమృతాంశుకర ప్రకరాభిరామమై 5-26
విచలేక్షణము లింతరుచిర మగునె 6-52

ఇట్లు విశేష్యములు బహువచనమందున్నను ము వర్ణకాంత విశేష ణము లేక వచనమందుండుట పెక్కుచోట్లఁ గానఁబడు చున్నది.

అంభోవాసియై గౌరి 6-107 విశేష్యము స్త్రీలింగము విశేషణము పుంలింగము.

విటవిటియలు నిల్చిరి పురము వీధులం దభినవమై 8-120

ఇట అభినవముగా అను నర్థము కూడ చెప్పుకొన వచ్చును. ఇట్లు కా, క లకు బదు లయి, ఐ అనుక్త్వార్థక రూపములు పెక్కుచోట్ల వాడఁ బడినవి.

మధుఁడాయన వ్రపము వెట్టినట్టులై 9-99

అట్టుగన్ పడఁతులు శోభాకరమైరి 9-115 శోభాకరులైరి యని యుండవలెను.

ఆ రామానమూహం బభిరామ కేళీలాలసలై 9-107 ఆరామలు. మునితతి కరముకుళితులై 7-80 మునులు. ప్రౌ.వ్యా. ఇట్టివాని నంగీకరించినది. భ్రమ రములు.........పంకరుహానన గంధలుబ్ధులై9-118 లుబ్ధములై. హర్మ్యమాలి కలు సుధాధవళితలుగాఁగ 12-205.

నన్నెచోడుఁడు ముకుళిత కరులై అనుటకు కరముకుళితులై 7-80 యనియు. క్షుభితమనస్కులై యనుటకు మనః క్షుభితులై యనియు, బధిరీకృత దిక్కమై యనుటకు దిగ్బధిరీకృతమై 8-24 అనియు వాడినాఁడు.

నగపతి నమస్కృతులై అను సమాసమును నన్నెచోడుఁడు నగపతి చేత నమస్కృతులై అని వ్యస్తముగా వాడినాఁడు. 7-139 అట్టి, పోని యనునవి యౌపమ్య సూచక విశేషణములుగా వాడఁ బడినవి.

దొంతివెట్టి మ్రింగునట్టి గణములోన 11-95

విడల్వడ వ్రేసినట్టి కైపున 11-42

ప్రద్యుమ్ను వనంబునుం బోని 3-41

తపోలక్ష్మి ముఖ విశేషంబునుం బోని 6-86

పోనికి ముందుండు • నుపమానమ్ము ద్వితీయాంతమై ద్రుతముతో గూడియున్నది. పోని యనఁ బోలిన యని యర్థము.

## వాక్య నిర్మాణము

ప్రాఙ్నన్నయ యుగమునందలి శాసనములలో వలెఁ గుమార సంభవమున సమాపక క్రియలు లేని వాక్యములు కొన్ని కాననగుచున్నవి. వానిలోఁ గొన్నింట విశేషణములో, తచ్ఛబ్దాను ప్రయోగముతోఁ గూడిన ధాతుజ విశేషణములో, క్రియా కార్య మొనరించు చుండును. కొన్నింట అగు ధాతువు నధ్యాహార్యము చేసికొనవలెను.

హేమాద్రి విస్తార మెంత (అగు) 3-5; ఇదియ మనకుఁ గర్తవ్యంబు 4-52; నా కిది యేమి గహనంబు 4-52; మహాదేవ ధ్యాన నిరతులప్పురి విప్రుల్ (అగుదురు) 7-115. వీ రేకాదశ రుద్రులు 11-86; శ్రీవర్ణాకారంబులు చెవులు 3-67; వారెల్లఁ గామ వశులగు వారు 4-81.

అగు వాడఁబడిన వాక్యములును గొన్ని కలవు.

మురహారునకు నీకు హస్తిమశ కాంతరము (అగు)
ఆ పరమునకు నీకుఁ బర్వత పరమాణ్వంతరము తలఁపఁ బతి యెట్టులగున్ 6-9
సర్వగుఁడై నిశ్చలుఁ డగు నేకాంతుఁడయ్యు సర్వాత్ముఁడగున్ 6-74
ఆడువారు సిక్కని డెందంబు వారు జగతి 5-93

అను వాక్యము ప్రాఙ్నన్నయ శాసనములందలి "వక్రంబు వచ్చువాన్డు.... పాఱ జమ్పినవాన్డు" అను శాసన వాక్యమును బోలియున్నది. డెందంబు వారనఁగా డెందంబు గలవారని యర్థము.

కొన్ని వాక్యములందుఁ దుమున్నర్థకములే భావార్థ ద్యోతకములై విశేష్యములవలెఁ గర్తలుగా వాడఁబడి యున్నవి.

వినం గొనియాడఁ జాలదే 1-57
కలిగియుఁ జెప్పను జూపను దలఁపను రాదెల్లచోటఁ దానై యెందున్ గలయఁడు 6-74 ఇట రాదనఁగాఁ గూడదని యర్థము.
దానవ పతిమీఁద నడవఁ దగునే మీకున్ 10-166

మహత్సమూహార్థక శబ్ద మమహత్కార్య యుక్తమయ్యును దాని విశేషణ క్రియలు మహత్కార్య యోగ్యములగుట యందందుఁ గానవచ్చుచున్నది.

> ఆరామా సమూహాం బభిరామ కేళీలాలసలై 9-167
> మునితతి కరముకులితులై 7-80
> వ్రాలిరి శరఘట్టనముల వడి నిరువాగున్ 11-129
> శృంగములు మూఁగి చెలువొందు బిసరుహంబు పోఁకు దాల్చియుఁ గర
> మొప్పు భంగివోలె 6-85

మూఁగియన మూఁగుటచే నని యర్థము. ఇటక్త్వార్థకము హేత్వర్థమున వాడఁబడినది.

> వగచిన చిత్తము నలఁదురి మొగిచిన కనుఁగవయు నుదుట మోపిన కేలున్
> వెగచిన కంఠము నుడుగక వెగసిన నిశ్శ్వాస తతియు నీరజముఖకిన్ 5-108

ఇట్టి వాక్యములలో అగును, అను పదము నధ్యాహార్యము చేసికొనవలయును.

కొన్ని వాక్యములలో నేక దేశాన్వయము కనఁబడు చున్నది.

> అమ్మహాదేవి వలన లబ్ధ వరప్రసాదుండై 1-71

ఇట దేవి వలన అనునది లబ్ధ అను పదముతో మాత్ర మన్వయించును.

> త్రిభువన కంటకులైన గజాసురాదులన్
> బరువడి నోర్చి విశ్వము శుభ స్థితి నిల్పినవాఁడు దొల్లి నీ
> హరియె పితామహుండె దివిజాధిపుఁడే సురలే మునీంద్రులే 2-31

ఈ వాక్యమున హరి, పితామహుఁడు, దివిజాధిపుఁడు, సురలు, మునీంద్రులు అనున వన్నియు నిల్పినవాఁడు అను పదముతో నన్వయించు చున్నవి. అందుఁ గొన్ని యేకవచనమునను గొన్ని బహువచనమునను ఉన్నవి. మొదటి పదమైన హరి యేకవచనాంతమై యుండుటచేఁ గాఁబోలు కవి నిల్పినవాఁడని యేకవచనమే వాడియున్నాఁడు. ఇట నిల్పినవారని యుండుట యుక్తము.

సంస్కృతమున యత్ తదాది సంబంధ బోధక సర్వనామములతోఁ గూడిన వాక్య యోజన యధికముగాఁ గనిపించును. నన్నయ భారతమున నట్టి వాక్యములు కొన్ని యున్నవి. కుమార సంభవమునఁ గూడ నట్టివి కొన్ని లేకపోలేదు కాని వాని సంఖ్య చాల తక్కువ.

నాకుఁ గాకొరునకు నిట్లు నేకుఱునె యొక్కట లాభము లెన్ని యన్నియున్ 1-50
నాకుఁ గూర్చు గుమ్మ లెవ్వరీ కొమ్మలందు వారు నేకొని రక్షింపవలయుఁపీని 6-27

సంస్కృతమునవలెఁ దెలుఁగునఁ గర్మణ్యర్థక వాక్యము లెక్కువగాఁ గనిపింపవు. నన్నయ భారతమున నట్టివి కొన్నియున్నవి. తరువాత వాని సంఖ్య తగ్గినది. మరల నిప్పుడాంగ్లభాషా ప్రభావమున నట్టి వాక్యముల సంఖ్య యధికమగు చున్నది. కుమార సంభవమునఁ గర్మణ్యర్థకము లై దాఱుకంటె నెక్కువగా లేవు. అవి క్రియలను గూర్చి తెల్పునవు డొసంగఁ బడినవి. కర్తృపదములకుఁ జే, చేత వర్ణకంబులు చేర్చి సంస్కృత తప్రత్యయాంతరూపములను గూడ కర్మణ్యర్థకములుగా వాడవచ్చును. కుమార సంభవమున నట్టి వొండు రెండున్నవి.

నగపతిచేత నమస్కృతులై వీడ్కొని చనుదెంచిరి 7-139
తారుదారకాసురుచేతం బరాజితులై 4-47

నన్నయ భారతమున మనమిప్పుడు శత్రర్థ చువర్ణము వాడుచోట తచ్ఛబ్దాను ప్రయోగముతోఁ గూడిన తద్ధర్మక్రియాజన్య విశేషణములు వాడఁబడిన వాక్యములు పెక్కున్నవి. కుమార సంభవమునఁ గూడ నట్టివి కొన్ని కనఁబడుచున్నవి.

కలహాభోజనుండైన నారదమహాముని కలహావలోకనార్థంబు లోకంబులఁ బరిభ్రమించువాఁడు తత్కాంతారాంతరంబునం జనిచని 60-52

ఈ వాక్యమున నారదమహాముని, పరిభ్రమించువాఁడు అనునవి సమానాన్వయము కలిగియున్నవి. ఆంగ్లమున నిట్టి వానిని "Put in apposition with" అందురు. మనమిప్పుడు పరిభ్రమించువాఁడను దానికి బదులు-పరిభ్రమించుచు అని వాడుదుము.

పరమపరు శివునిఁ గాంచు టది పరపదవి సుమ్ము 12-220

ఇట్లు అది, తాను అను పదము లూతపదములుగా వాడఁబడిన చోట్లు కొన్ని గలవు. ఇచ్చట అది లేకపోయినను అర్థభంగము కలుగదు.

ఇట్లయినఁదుదిగానెడ నింద్రుఁడు నీవుఁ దక్కు లే 4-63

ఇచ్చుట భావార్థక ట ప్రత్యయముతోఁ గూడిన రూపము దక్కుదురా యను తద్ధర్మ క్రియార్థమున వాడఁబడినది.

కుమార సంభవమున దీర్ఘములైన వచనము లెక్కుడను లేవు. ఉన్న వచనములు పెక్కు పరోక్ష వచనములుగనే (Indirect) యున్నవి. ప్రత్యక్షవచనములు తక్కువ. అట్టివి నాలుగైదున్నవి.

దక్షుండందఱ నాక్షేపించి "మీరు భిక్షువలని భయంబున దాక్షాయణి పక్షంబునఁ బలికినం గర్మబాహ్యుండైన పాషండుండు పూజ్యుండగునే" యని యెవ్వరిం గైకొనక 2-41.

అని నెనరు ముట్టం బూనిన కుసుమాయుధు పూనికి వజ్రాయుధుండు ఘనంపలిచి తారు దారకాసురుచేతం బరాజితులై పరమేష్ఠిమఱువుఁ జొచ్చిన విధంబును.........ఎఱింగించి . . ...."హరగిరిజలు నైష్ఠికానుష్ఠానులై హిమవంతంబున నున్నవారు. వారికి సంగమంబుసేసి జగద్ధితంబు సేయు మిది యనన్య విషయంబు. నీ వలనన కానిసాధ్యంబుకాదు కావున నిన్నుం బ్రార్థించితి" మెట్లనిన 4-47. ఇందు పరోక్ష ప్రత్యక్షవచనములు రెండు నున్నవి.

కొన్ని చోట్ల నొక పద్యమునందుఁ బూర్తికాని యర్థము తరువాతి వచనములందో పద్యములందో పూర్తి చేయఁబడినది.

కృష్ణాజినోత్తరీయులు........దివ్యులు భవ్యుల్ 6-63
అనంబరఁగు దివ్యగణంబులందు 6-64
ఆ. దానవు బలిమియు, విల్లునేర్పుఁజూచి పీనిచేత 12-149
కం. సురవరులు పెక్కుమాఱులు పరిభవపడిరి 12-150

నన్నెచోడుఁడు "సరళముగాఁగ భావములు జానుఁదెనుంగున నింపుపెంపుతోఁ బిరిగొన" నను పద్యమున జాను తెనుఁగు తన కభిమతమైనట్లు చెప్పెను. కాని ఆ జాను తెనుఁగెట్టిదో యాతఁడు స్పష్టముగా నిర్వచించి యుండలేదు. కన్నడమున. నాగవర్మ గుణవర్మలీ "జాణ్ణుడి"కిఁ బేరు పొందినవారఁట. జన్నకవి యశోధర చరిత్రలో గుణవర్మ జాణ్ణుడి నభినందించియున్నాడు. ఈ కన్నడ కవులు కూడ 'జాణ్ణుడి' నిదమిత్థమని చెప్పి

యుండలేదు. నన్నెచోడుఁడు జాను తెనుఁగను పదము నా కన్నడ కవుల జాణ్ణుడి ననుసరించియే వాడియుండును. పాల్కురికి సోమనాథుఁడు "బలుపొడతోలుసీరయును'' అను పద్యము జాను తెనుంగని చెప్పెను. దానినిబట్టి కూడ జాను తెనుఁగు స్వరూపమును నిశ్చయించుట కవకాశము లేదు. ఇందలి చీర, వల్లు పదములు సాంస్కృతికములే. సరి అనునది వైకృతము. ఇందు సంస్కృత సమాసములు లేవు. దీనినిబట్టి సంస్కృత సమాసములు లేనిదియు, సంస్కృతపద బహుళముకానిదియు, సర్వసుబోధ మగునదియు నగు తెలుఁగు జాను తెనుఁగని యూహింపవచ్చును. కాని కుమార సంభవమున దీర్ఘ సంస్కృత సమాసములును, సంస్కృత పద బాహుళ్యమును గూడఁ గానఁబడును. అతఁడు జాను తెనుఁగే వాడవలె నన తలంచియు దానిని బూర్తిగాఁ గార్యరూపమున ననుసరింప లేకపోయె నని చెప్పవచ్చును. అతఁడు తననాఁడు వ్యవహారమున నున్న పదములు, సమాసములు పెక్కువాడెను. తమిళ కన్నడ పదములు యథేచ్ఛముగాఁ బ్రయోగించెను. అతఁడు వాడిన క్రియలలో నధికమైన వైచిత్రి కానిపించును. అతని కుమార సంభవ మందలి భాషాప్రయోగ విశేషములు కొన్ని యిట సూచించితిని. ప్రాజ్ఞు లిందలి దోషములు సవరించి లోపములు పూరింతురుగాక.

———

BCI

A0UA102B107 BC

అకాడమి ప్రచురణలు:

1. తెలుగు సామెతలు
2. పదబంధ పారిజాతము, 1వ భాగం
3. పదబంధ పారిజాతము, 2వ భాగం
4. నన్నయ పద ప్రయోగ కోశము
5. టాగోరు శతవార్షిక సంచిక
6. సాహిత్యోపన్యాసములు 1
7. సాహిత్యోపన్యాసములు 2
8. సూక్తి సుధాకరము
9. ధాతు నిఘంటువు.
   (ఆంధ్రక్రియా స్వరూపమణి దీపిక)
10. నన్నెచోడుని పద ప్రయోగ కోశము
11. వ్యవసాయ వృత్తి పద కోశము
12. దక్షిణ భారత సాహిత్యములు
13. ప్రాచీనాంధ్ర చారిత్రక భూగోళము
14. కథానికల సంపుటములు
15. ఉర్దూ సాహిత్య చరిత్ర
16. సాహిత్యోపన్యాసములు 3
17. బ్రౌన్ జీవిత చరిత్ర
18. సాహిత్యోపన్యాసములు 4
19. సాహిత్యోపన్యాసములు 5
20. ఆంధ్ర మహాభాగవతము
21. ఆంధ్ర శతకావళి,
   (సుమతీ. వేమన, కృష్ణ. దాశరథి. కాళహస్తి, భాస్కర, నరసింహ, ఆంధ్రనామ శతకాల సంస్కృతానువాదము.)
22. రస గంగాధరము,
   (ఆంధ్రానువాదము)

అచ్చులో నున్నవి:

1. శ్రీనాథ పద ప్రయోగ కోశము
2. సి. పి. బ్రౌన్స్ తెలుగు–ఇంగ్లీషు డిక్షనరి

V. R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA D.P.R.I. Acc. No.

## మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

| | |
|---|---|
| పుస్తకం సంఖ్య | AOUA102B107 |
| పుస్తకం పేరు | సాహిత్యోపన్యాసములు05 |
| తారీఖు | 31 December 2025 |
| ముందు అట్ట | yes |
| వెనుక అట్ట | yes |
| మొత్తం పేజీలు | 93 |
| పెద్ద సైజు పేజీలు | no |
| ఖాళీ పేజీలు | CI, BCI, [illegible] |
| లేని పేజీలు | No |
| తయారు చేసినది | M. Raji |
| పేజీలు విడదీసినది | M. Raji |
| స్కాన్ చేసినది | [illegible] |
| పరీక్ష చేసినది | anusha |
| పేజీలు సరిచూసినది | |
| బైండింగు చేసినది | |
| ప్యాకింగు చేసినది | |
| పరిస్థితి | Good |